
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి : 01 సంచిక : 88 హైదరాబాద్ బుధవారం 22 - 11 - 2023 పేజీలు : 08 వెల : 04




## ఏటా 4 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం

- వరి కనీస మద్దతు ధర రూ.3100 ఇస్తాం
- మానకొండూరులో ఎవరెన్ని నిధులిచ్చారో చర్చకు సిద్ధమా ?
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్

2 లో..





## అప్పుల రాష్ట్రంగా తెలంగాణ



- కేసీఆర్ సర్కార్ అవినీతిపై విచారణ జరిపిస్తాం
- నీళ్లు, నిధులు, నియామకాల.. తెలంగాణ ఆకాంక్ష నెరవేరలేదు
- మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారు
- అక్షరాస్యతలో నేషనల్ యావరేజ్ కంటే తెలంగాణ వెనుకబడిరది
- కేసీఆర్ ఎన్మికల హామి 3,116/` నిరుద్యోగ భృతి ఎక్కడ?
- కేసీఆర్ హయాంలో 6వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు
- కేంద్ర ప్రభుత్వం పాలసీ వల్ల మంచి కంపెనీలు హైదరాబాద్‌కి వస్తున్నాయి
- పెట్రోల్ మీద వ్యాట్ వేసింది కేసీఆర్ ప్రభుత్వమే.. కేంద్ర కాదు
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణని సీఎం కేసీఆర్ అప్పుల పాలు చేశారని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై ఆమె ఆందోళ వ్యక్తం చేశారు. తెలంగాణలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం వెంగళ్ రావు నగర్ లోని ముగ్ధ బాంకెట్ హాల్ లో నిర్వహించిన మీట్ ది గ్రీట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని నిర్మలా సీతారామన్ ప్రసంగించారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ...''ఎన్నికల ప్రచారంలో నా మొదటి సమావేశం ఇది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎడ్యుకేటెడ్, ప్రొఫెషనల్స్‌తో పాటు అన్ని సెక్షన్స్ ఉంటాయి. తెలంగాణలో ఈ ఎలక్షన్స్ చాలా ముఖ్యమైనవి. ఈ ఎలక్షన్స్ ప్రాముఖ్యత ప్రజలకు తెలపాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేయటంలో కేసీఆర్ సర్కార్ విఫలమైంది. కేసీఆర్ సర్కార్ అవినీతిపై విచారణ జరిపిస్తాం. బీసీ నేతను ముఖ్యమంత్రి చేసి తీరుతాం. ఎస్సీ వర్గీకరణపై ప్రధానమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటాం. నీళ్లు, నిధులు, నియామకాల.. తెలంగాణ ఆకాంక్ష నెరవేరలేదు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారు. హైదరాబాద్ లాంటి సిటీని.. నైపుణ్యం ఉన్న యువతను ఉపయోగించుకోవటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. రాష్ట్ర చేసిన అప్పులు రాబోయే తరాలకు భారంగా మారుతోంది. దళిత ముఖ్యమంత్రి సంగతి దేవుడెరుగు. డిప్యూటీ సీఎం రాజయ్యను ఆరు నెలలకే తొలగించారు. అక్షరాస్యతలో నేషనల్ యావరేజ్ కంటే

మిగతా 2లో..

### రఘునందన్ రావు లుచ్ఛా

ఇచ్చిన హామీలేవి అమలు చేయలేదు

కాంగ్రెసోళ్లకు సిగ్గు ఉండాలి

- ఎద్దు,ఎవుసం తెలవని సన్నాసులు
- దౌల్తాబాద్‌లో బీఆర్ఎస్ యువజన గర్జనలో మంత్రి కేటీఆర్



2 లో..



### మైనంపల్లి ఆస్తులపై ఈసీ ఆరా

తెలంగాణ వీణ, హైదరాబాద్: మల్కాజిగిరి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు, మెదక్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌కు చిక్కులు తప్పవా..? విలాసవంతమైన కార్లతో వారు చేసే హంగామానే.. వారికి ఇబ్బందులు తెచ్చిపెట్టనుందా? ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్తులు? బయట కనిపిస్తున్న విలాసాలకు పొంతన లేదని ఐటీ, ఈసీకి అందుతున్న ఫిర్యాదులతో వారిపై చర్యలు తప్పవా? అంటే అవుననే సమాధానం ఇస్తున్నాయి జరుగుతున్న పరిణామాలు. మైనంపల్లి హనుమంతరావు ఫ్యామిలీపై వరుస ఫిర్యాదులు

మిగతా 2లో..



### అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచేది లేదు సచ్చేది లేదు

- కాంగ్రెస్ గెలిస్తే డజన్ మంది ముఖ్యమంత్రి అభ్యర్థులు ఉన్నారని ఎద్దేవా
- కాంగ్రెస్ పార్టీకి ఇరవై సీట్లకు మించి రావని జోస్యం
- మధిరను భట్టి పట్టించుకోలేదన్న ముఖ్యమంత్రి
- మధిర నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్

2లో..



### కేసీఆర్ హయంలో 91వేల మంది రైతుల ఆత్మహత్యలు

- కేసీఆర్‌కు పదేళ్లు అవకాశమిచ్చారు.. కాంగ్రెస్‌కు ఒక్కసారి ఇవ్వండి
- ఈ పదేళ్లలో కేసీఆర్ చేసిందేమీ లేదని రేవంత్ రెడ్డి విమర్శలు
- బీఆర్ఎస్ పార్టీకి మరోసారి అవకాశం ఇస్తే తెలంగాణ పరిస్థితిని ఊహించలేమని వ్యాఖ్య
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని రేవంత్ రెడ్డి హామీ

8 లో..

### రూ 1760 కోట్లు

ఈసీ నిఘాలో పట్టుపడిన డబ్బు

తెలంగాణ వీణ, హైదరాబాద్ : 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం కఠినంగా వ్యవహరిస్తోంది. ఓటర్లకు ప్రలోభాల విషయంలో పకడ్బందీ చర్యలు చేపట్టింది. ఆయా రాష్ట్రాల అధికారులు, పోలీసుల సమన్వయంతో విస్తృతంగా తనిఖీలు చేపట్టగా భారీగా అక్రమ నగదు పట్టుబడిరది. ఇందులో భాగంగా ఇప్పటివరకు మొత్తం రూ.1760 కోట్ల విలువైన అక్రమ నగదు, మద్యం, మాదక ద్రవ్యాలు, బహుమతులు, ఇతరత్రా సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడిరచింది. అక్టోబరు 9న ఎన్నికల తేదీలు ప్రకటించినప్పటి నుంచి ఈ మొత్తాన్ని సీజ్ చేసినట్లు తెలిపింది. 2018లో ఇవే రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీజ్ చేసిన దాంతో పోలిస్తే దీని విలువ ఏడు రెట్లని పేర్కొంది. గత ఎన్నికల్లో రూ.239.15 కోట్లు పట్టుబడినట్లు తెలిపింది. అయితే, తెలంగాణలోనే అత్యధికంగా దాదాపు రూ.659 కోట్ల మేర సీజ్ చేసినట్లు వివరించింది. రాజస్థాన్ లో రూ.650.7 కోట్లు, మధ్యప్రదేశ్ లో రూ.323.7 కోట్లు, ఛత్తీస్ గఢ్ లో రూ.76.9 కోట్లు సీజ్ చేసినట్లు వెల్లడిరచింది.షెడ్యూల్ లో భాగంగా ఇప్పటికే ఛత్తీస్‌గఢ్, మిజోరం, మధ్యప్రదేశ్‌లో పోలింగ్ ముగిసింది. ఈ నెల 25న రాజస్థాన్ లో, 30న తెలంగాణలో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ క్రమంలో తనిఖీల సందర్భంగా




మిగతా 2లో..

### హైదరాబాద్ లో ఓటింగ్ కేంద్రాలు ఇవే

49 ఓట్ల లెక్కింపు కేంద్రాల వివరాలు

ముషీరాబాద్, ఏవీ కళాశాల, దోమల్ గూడ.
మలక్‌పేట, ఇండోర్ స్టేడియం, అంబర్ పేట,
రెడ్డి ఉమెన్స్ కళాశాల, నారాయణగూడ,
ఖైరతాబాద్, జూబ్లీహిల్స్,
కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం, యూసుఫ్ గూడ.
సనత్ నగర్ ? కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, ఓయూ క్యాంపస్.
నాంపల్లి, జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్, మాసబ్ ట్యాంక్.
కార్వాన్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, మాసబ్ ట్యాంక్.
గోషామహల్, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, కోఠి.
చార్మినార్, కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కళాశాల, నాంపల్లి.
చాంద్రాయణగుట్ట, నిజాం కళాశాల, బషీర్ బాగ్.
యాకత్ పురా, సరోజిని నాయుడు వనితా మహా విద్యాలయ, నాంపల్లి.
బహదూర్ పురా, అరోరా కళాశాల, బండ్లగూడ.
సికింద్రాబాద్, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్, ఓయూ.
కంటోన్మెంట్ , వెస్లీ కళాశాల, సికింద్రాబాద్.

2లో..

# ఏటా 4 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం





తెలంగాణ వీణ, హైదరాబాద్ : రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు ఏటా 4 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా సరఫరా చేస్తామని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. దేశానికి అన్నంపెట్టే రైతన్నకు కనీస మద్దతు ధరను ఏకంగా రూ.3100లు చెల్లిస్తామని ప్రకటించారు. మానకొండూరు బీజేపీ అభ్యర్థి ఆరెపల్లి మోహన్ తో కలిసి బెజ్జంకిలో నిర్వహించిన రోడ్ షోకు భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కేసీఆర్ కు ఓట్లేసి గెలిపిస్తే చేసిందేమిటి? తాగి పండుకోవడం తప్ప? దేశమంతా ఇండ్ల మంజూరు చేస్తున్న మోదీ ప్రభుత్వం తెలంగాణకు 2.4లక్షల ఇండ్లకు నిధులిస్తే వాటిని దారి మళ్లించిన కేసీఆర్ ఒక్క ఇల్లు అయినా మీకు ఇవ్వలేదు. ఇక్కడి ఎమ్మెల్యే ఎందుకు సీఎంను అడగలేదు? 50 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వలే. నిరుద్యోగ భృతి ఇవ్వలే. ఎందుకు నిలదీయలేదు? దళిత బంధు, బీసీ బంధు పథకం ఎందుకు ఇవ్వలేదు.. దళిత బంధు పథకంలో 30 శాతం కమిషన్ ను ఎమ్మెల్యేలే తీసుకుంటున్నారని కేసీఆరే స్వయంగా చెప్పిండు కదా.. అయినా ఎందుకు టిక్కెట్ ఎందుకు ఇచ్చారు? ఎందుకంటే అందులో కేసీఆర్ కు వాటా పంపిస్తున్నారు.పేదలందరికీ రేషన్ బియ్యం ఉచితంగా ఇస్తోంది మోదీ ప్రభుత్వమే? మరో ఐదేళ్లపాటు ఉచితంగా రేషన్ బియ్యం ఇవ్వబోతున్నారు. అంతేగాదు.. బీజేపీ అధికారంలోకి వస్తే వరికి కనీస మద్దతు క్వింటాలుకు రూ.3100 ఇస్తాం.ఆరేపల్లి మోహన్ పక్కా లోకల్. అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి. నిజాయితీపరుడు. వారిద్దరూ నాన్ లోకల్. సిట్టింగ్ ఎమ్మెల్యే ఎట్లాంటోడో సీసీ కెమెరాలు చూస్తే తెలుస్తది? కేసీఆర్ వన్నీ అబద్దాలే.. మోటార్లకు మీటర్లు పెట్టాలనుకున్నది కేసీఆరే. మేం వార్నింగ్ ఇస్తే వెనుకడుగు వేశారు.. మళ్లీ గెలిస్తే మోటార్లకు మీటర్లు పెట్టే ప్రమాదం?ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. కాంగ్రెస్ ఇచ్చే 6 గ్యారంటీలకు విలువ లేదు. ఢిల్లీలో, గల్లీలో అధికారం లేని కాంగ్రెస్ ఇచ్చే గ్యారంటీలకు గ్యారంటీ ఏమిటి? రాష్ట్రంలో బీజేపీని గెలిపిస్తే ఏటా 4 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. దేశానికి అన్నం పెట్టే రైతును ఆదుకునేందుకు వరికి కనీస మద్దతు ధర రూ.3100లుగా చెల్లిస్తాం?బీజేపీకి ఓటేసి గెలిపించాలని కోరుతున్నా..

# రఘునందన్ రావు లుచ్చా

తెలంగాణ వీణ, సిద్దిపేట : ఎన్నికల ప్రచారంలో భాగంగా దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్‌లో బీఆర్ఎస్ యువజన గర్జనలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఈ సారి దుబ్బాక కోరుతున్నాం.. రఘునందన్ ఇంటికే అంటూ వ్యాఖ్యలు చేశారు. రఘునందన్ రావు అనేక లుచ్చా మాటలు చెప్పారని.. ఇచ్చిన హామీలేవి అమలు చేయలేదని మండిపడ్డారు. ఆరోజు చెప్పిన లుచ్చా మాటలు మళ్ళీ చెబుతున్నారని అన్నారు. ఒక్క ఛాన్స్ అంటున్న కాంగ్రెసోళ్లకు సిగ్గు ఉండాలన్నారు. ఎద్దు తెలువదు, ఎవుసం తెలవని సన్నాసులు రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ అంటూ విరుచుకుపడ్డారు. రైతు బంధు దుబారా అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కొత్త సరుకు కాదని.. కొత్త సీసాలో పాత సరుకంటూ వ్యాఖ్యలు చేశారు. "ఇక బీజేపీ నుంచి మీ దగ్గర ఓర్రుబోతు ఉన్నడు. మాటలు తప్ప చేతలు లేవు. కాంగ్రెస్ వస్తే మళ్ళీ చీకటి రోజులే వస్తాయి. ఎన్నికల తరువాత 18 ఏళ్లు నిండిన తరువాత ఆడబిడ్డలకు సౌభాగ్య లక్ష్మీ అందజేస్తాం. అసర పెన్షన్ రూ.5 వేలకు పెంచుతాం.. రైతుబంధు 16 వేలకు తీసుకెళ్తాం.. సిలిండర్ 400 కే ఇస్తాం. కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్‌ను జనవరి నుంచి ఇస్తాం. అడడా చిన్న చిన్న పంచాయతీలు ఉంటాయి.. అన్ని పక్కన పెట్టి కారుకు ఓట్లు గుద్దాలి. ఢిల్లీ నుంచి షేర్లు, బబ్బర్ షేర్లు బయలు దేరిండ్లు. అయినా కేసీఆర్ భయపడటం లేదు.. సింహం సింగిల్‌గానే వస్తుంది.. గుంపులుగా ఎవస్తాయో మీకు తెలుసు" అంటూ మంత్రి కేటీఆర్ కామెంట్స్ చేశారు.

# హైదరాబాద్ లో ఓటింగ్ కేంద్రాలు ఇవే

తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణలో నవంబర్ 30న జరగనున్న పోలింగ్ నేపథ్యంలో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం లెక్కింపునకు సంబంధించి ఇప్పటి నుంచే సర్వం సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 49 లెక్కింపు కేంద్రాలను ఎంపిక చేసింది. ఇప్పటికే పనులు స్టార్ట్ చేసింది ఈసీ.హైదరాబాద్ మహానగరంలో అత్యధికంగా 14 లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు ఎన్నికల సంఘం అధికారులు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. మిగిలిన 13 నియోజకవర్గాలకు విడిగా కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రంగారెడ్డి జిల్లాలో నాలుగు, మిగిలిన జిల్లాల్లో ఒక్కొటి చొప్పున ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.

**రంగారెడ్డి జిల్లాకు సంబంధించి ఓట్ల లెక్కింపు:**

ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, కల్వకుర్తి నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల ఎక్కింపు సివిఆర్ ఇంజనీరింగ్ కళాశాల, ఎల్బీనగర్ నియోజకవర్గ లెక్కింపు సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, రాజేంద్ర నగర్, చేవెళ్ల, షాద్ నగర్ నియోజకవర్గాల కౌటింగ్ లార్డ్స్ ఇంజనీరింగ్ కళాశాల, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాలకు సంబంధించి బాలయోగి స్టేడియం, గచ్చిబౌలిలో ఓట్ల లెక్కింపు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోంది.ఇక తెలంగాణ వ్యాప్తంగా నవంబర్ 30వ తేదీన ఎన్నికల పోలింగ్ జరుగుతుండగా, డిసెంబర్ 3వ తేదీన కౌటింగ్ చేపట్టేందుకు ఎన్నికల సంఘం అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.




# అప్పుల రాష్ట్రంగా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

అప్పుల రాష్ట్రంగా తెలంగాణతెలంగాణ వెనుకబడిరది. కేసీఆర్ ఎన్నికల హామీ 3,116/` నిరుద్యోగ భృతి ఎక్కడ? కేసీఆర్ హయాంలో 6వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని బూతులు తిట్టే ప్రభుత్వం తెలంగాణకు అవసరమా? జనవరి 22వ తేదీన అయోధ్య రామమందిరం ప్రారంభిస్తాం" అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

**పెట్రోల్ మీద కేసీఆర్ ప్రభుత్వం వ్యాట్ వేసింది**

"2014లో ఆంధ్ర తెలంగాణ విభజన జరిగినప్పుడు తెలంగాణ దగ్గర ఎక్కువ డబ్బు ఉండేది. హైదరాబాద్ డెవలప్‌మెంట్ అయి రెవెన్యూ సెంటర్‌గా మారింది. రెవెన్యూ జనరేట్ చేసే ప్రాంతం తెలంగాణలో హైదరాబాద్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఉంది. కానీ అలాంటి తెలంగాణను రెవెన్యూని డెఫిసిట్ చేసిన ఘనత కేసీఆర్‌కి దక్కుతుంది. కేంద్ర ప్రభుత్వం పాలసీ వల్ల మంచి కంపెనీలు హైదరాబాద్‌కి వస్తున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్ చేయడానికి సత్తా లేకుండా పోయింది. కుటుంబ పాలనా పార్టీ, సరిగ్గా డబ్బు యూస్ చేయలేని పార్టీ మనకు కావాలా..? జూబ్లీహిల్స్‌లో హయ్యర్ పూర్ సెక్షన్ ఉంది. మన ఫ్యూచర్ అప్పుల పాలు అవుతుంది. కోవిడ్ లాంటి టైం లో బారో చేసి ఫైనాన్స్‌ని, ఫ్యూచర్‌కి బర్డెన్ పడకుండా కేంద్ర ప్రభుత్వం నడిపింది. ఒక్క ప్రాజెక్ట్‌ని బీఆర్ఎస్ ప్రభుత్వం సరిగ్గా పూర్తి చేయలేదు. కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలను మరిచారు. దళిత సీఎం ఎటు పోయింది. జూబ్లీహిల్స్‌లో యంగ్ కాండిడేట్ ఉన్నాడు సపోర్ట్ చేయండి. డెవలప్‌మెంట్ చేసే పార్టీ కావాలి. ప్రజలకు పనికొచ్చే పనులను కేసీఆర్ చేయట్లేదు. పెట్రోల్ మీద కేసీఆర్ ప్రభుత్వం వ్యాట్ వేసింది. వ్యాట్‌ని కేంద్ర ప్రభుత్వం వేయలేదు. పార్టీ పేరులో తెలంగాణ తీసేసిన కేసీఆర్.. నేడు తెలంగాణ గురించి అన్ని మాట్లాడుతున్నారు" అని నిర్మలా సీతారామన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014లో ఆంధ్రా తెలంగాణ విభజన జరిగినప్పుడు తెలంగాణ వద్ద చాలా సొమ్ము ఉండేది.. అలాంటి రాష్ట్రాన్ని కేసీఆర్ సర్కార్ అప్పుల రాష్ట్రంగా మార్చిండు.. తెలంగాణలో ప్రభుత్వానికి రెవెన్యూ తీసుకొచ్చే ప్రాంతం హైదరాబాద్.. కానీ అలాంటి తెలంగాణను రెవెన్యూ లోటుకు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది అని ఆమె ఆరోపించారు. కేంద్రం తీసుకువచ్చిన పాలసీ వల్లే హైదరాబాద్‌కు అంతర్జాతీయ కంపెనీలు వస్తున్నాయి.. వేల కోట్ల పెట్టుబడి పెట్టి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు పనికి రాకుండా పోయింది అని నిర్మలా సీతారామన్ చెప్పుకొచ్చారు.కుటుంబ పార్టీ పాలనలోనూ.. నిధులు సద్వినియోగ పరుచుకోవడంలోనూ విఫలమైంది అని నిర్మలా సీతారామన్ వెల్లడిరచారు. నవంబర్ 30న జరగబోయే ఎలక్షన్స్ తెలంగాణకు చాలా ముఖ్యమైనవి.. ఈ ఎన్నికల ప్రాముఖ్యతను ప్రజలకు తెలపాలి.. బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మరిచిపోయింది దళితుడిని సీఎం చేస్తాన్న హామీ ఎటు పోయింది? కోవిడ్ సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బ తినకుండా.. భవిష్యత్ లో రాష్ట్రాలపై భారం పడకుండా నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది అని ఆమె చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడం లేదు.. కేంద్రం పెట్రోల్ ధరలు తగ్గించినా.. కేసీఆర్ పెట్రోల్ మీద వ్యాట్ తగ్గించకుండా, బీజేపీపై దురద జల్లే ప్రయత్నం చేశారు.. పార్టీ పేరు నుంచి తెలంగాణ అనే పదాన్ని తీసేసి.. మళ్లీ ఇప్పుడు తెలంగాణ గురించి మాట్లాడుతున్నారు అని నిర్మలా సీతారామన్ అన్నారు. కుటుంబ పాలనతో నిధులను సరిగ్గా వినియోగించలేని పార్టీ మనకు అవసరమా? అని ఆమె ప్రశ్నించారు.

# మైనంపల్లి ఆస్తులపై ఈసీ ఆరా

మొదటిపేజీ తరువాయి..

వెల్లువెత్తుతున్నాయి. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారంటూ వీరిపై ఐటీ, ఈసీకి ఫిర్యాదులు అందుతున్నాయి. ఇందే అంశంపై న్యాయవాది రాములు లోకాయుక్త, ఈసీ, ఐటీ అధికారులకు ఫిర్యాదులు చేశారు.మైనంపల్లి హనుమంతరావు అధికార దుర్వినియోగం, అవినీతికి పాల్పడ్డాడని లోకాయుక్తలో పిర్యాదు చేశారు న్యాయవాది రామారావు. మైనంపల్లి హనుమంత్ రావు, మైనంపల్లి వాణి, మైనంపల్లి రోహిత్‌ల పేర్లను తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మైనంపల్లి హనుమంతరావు అధికార దుర్వినియోగానికి పాల్పడి కోట్ల రూపాయల అవినీతి సొమ్ము కూడపెట్టారని ఆరోపించారు. ఆయన కుటుంబ సభ్యులకు కోట్ల రూపాయల విదేశీ కార్లు, అరబ్ గుర్రాలు, ఖరీదైన విలాస వస్తువులను బహుమతులుగా ఇచ్చాడని ఆరోపించారు న్యాయవాది. 2017 ఎన్నికల అఫిడవిట్‌లో తన ఆస్తి విలువ రూ. 3.50 కోట్లుగా, మైనంపల్లి వాణి ఆస్తి సుమారు రూ. 50 లక్షలుగా చూపించాడని.. కానీ వారు వినియోగించే విలసవంతమైన కార్ల విలువే రూ. 20 కోట్లుకు పైగా ఉంటుందని అన్నారు. 18 విదేశీ కార్లను అవినీతి సొమ్ముతో కొనుగోలు చేశారని ఫిర్యాదులో ర్కొన్నారు. కేవలం కార్లే కాదు, కోట్ల రూపాయల విలువ చేసే అరబ్ గుర్రాలు, విదేశీ పెంపుడు కుక్కలు, సొంత విమానాలు, విలాస వస్తువులు మైనంపల్లి రోహిత్ స్వంతం అని పేర్కొన్నారు. ఇక ఎలాంటి ప్రాక్టీస్ చెయ్యకుండానే రోహిత్ రెడ్డి 2020లో డాక్టర్ పట్టా పొందారని ఆరోపించారు న్యాయవాది రామారావు. ప్రజా ప్రతినిధి అయిన మైనంపల్లి హనుమంతరావు కుటుంబానికి చెందిన వేల కోట్ల ఆస్తులపై విచారణ చేపట్టాలని, ఆ దిశగా ఆదేశాలివ్వాలంటూ లోకాయుక్తాను కోరారు న్యాయవాది రామారావు. రోహిత్ తన తల్లి వాణితో కలిసి శివశక్తి రియల్టర్స్ ఎల్ఎల్‌పి ని 2021లో కేవలం రూ. 2 లక్షల పెట్టుబడితో స్థాపించారని, ఇంత తక్కువ పెట్టుబడితో వేల శాతం లాభాలు ఎలా గడిరచారని సందేహం వ్యక్తం చేశారు న్యాయవాది.మైనంపల్లి ఆస్తులపై సీనియర్ న్యాయవాది ఇమ్మానేని రామారావు ఫిర్యాదుతో తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి రంగంలోకి దిగారు. మైనంపల్లి ప్రమాణ పత్రాలపై వివరణ కోరుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నివేదిక కోరారు. ఈ మేరకు అధికారిక మెమో 9010/ఇశ్రీవఇబ. ఆ/ం /2023`1 జారీ చేశారు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి. ఫిర్యాదులో పేర్కొన్న ఆధారాలను నిర్ధారణ చేసి నివేదిక సమర్పించాల్సిందిగా రిటర్నింగ్ ఆఫీసర్‌ను ఆదేశించారు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి.

# అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచేది లేదు సచ్చేది లేదు

తెలంగాణ వీణ, మధిర : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచేది లేదు సచ్చేది లేదు.. ఆ పార్టీకి 20 సీట్లే వస్తాయని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మధిర నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్‌కు మద్దతుగా ప్రసంగించారు.ఇవాళ కాంగ్రెసోళ్లు కొత్త డ్రామా మొదలు పెట్టింద్రు. కాంగ్రెస్‌లో ఇవాళ డజన్ మంది ముఖ్యమంత్రులు ఉన్నారు. వాడు గెలిచేది లేదు సచ్చేది లేదు. గ్యారెంటీగా చెబుతున్నా.. మళ్ల గదే 20 సీట్లు. 20 లోపే ఇంకా. ఇవాళ మధిర పర్యటనతో 70 నియోజకవర్గంలో మాట్లాడుతున్నా. నేను ఇంకా 30 నియోజకవర్గాలు వెళ్లాల్సి ఉంది. అయింతా 30 పోతే ఇంకా ఊడ్సుకపోతది కాంగ్రెస్. నేను ఎట్లెట్ల పోతనో.. అట్ల ఊడ్సుకోని పోతున్నది కాంగ్రెస్. ఏం లేదు అంత వట్టిదే డంబాచారం. చాలా బ్రహ్మాండంగా పాత మెజార్టీ కంటే రెండు సీట్లు పెంచుకొని బీఆర్ఎస్ గవర్నమెంటే వస్తుంది. అందులో మీకు ఎలాంటి అనుమానం అవసరం లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు.మీరు కమల్ రాజ్‌ను గెలిపిస్తే లాభం జరగుదది కానీ.. ఈ భట్టి విక్రమార్కతో వచ్చేది ఏంది పోయేది ఏంది..? వట్టిగనే మిమ్మల్ని మాయమశ్చీంద్ర చేసి, నాకు ముఖ్యమంత్రి అని చెబుతుండు. ఆ పార్టీ గెలిస్తే కదా ముఖ్యమంత్రి. అదంతా అయ్యే పనికాదు. దళితవర్గం ఒక్క ఓటు కూడా భట్టి విక్రమార్కకు వేయొద్దు. ఈ పట్టి లేని భట్టి విక్రమార్కకు ఓటేస్తే మీకు వచ్చేది ఏంది..? పట్టులేనటువంటి, పట్టించుకోనటువంటి భట్టి విక్రమార్క మనకు చేసేది ఏంది..? ఆయన నియోజకవర్గానికే ఆరు నెలలకు ఒకసారి వస్తడు. చుట్టపు చూపులా వచ్చే మనిషి. అంతే కదా..? అని కేసీఆర్ పేర్కొన్నారు.






**మల్లు భట్టి విక్రమార్కకు ఒక్క ఓటు కూడా పడకూడదు**

ఒకవేళ కాంగ్రెస్ పార్టీ గెలిస్తే డజన్ మంది ముఖ్యమంత్రి అభ్యర్థులు ఉన్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అయినా ఆ పార్టీకి ఇరవై సీట్లకు మించి రావని వ్యాఖ్యానించారు. ఖమ్మంలోని మధిరలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మల్లు భట్టి విక్రమార్క మధిరను ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. మరోసారి ఆయనకు ఓటు వేసి గెలిపిస్తే ఆయన ఏమీ చేయరన్నారు. నియోజకవర్గానికి నష్టం జరుగుతుందని హెచ్చరించారు. ఆయన చుట్టపుచూపుగా నియోజకవర్గానికి వస్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇన్నాళ్లు దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుందని, వారిని పట్టించుకున్నది లేదన్నారు. దళిత సామాజిక వర్గం నుంచి మల్లు భట్టికి ఒక్క ఓటు కూడా పడకూడదని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి కమల్ రాజును గెలిపిస్తే ఈ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి దళితబంధు ఇస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ దేశానికే అన్నపూర్ణగా మారిందన్నారు. ప్రతి ఇంటికి మంచి నీరు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. రైతుబంధు సృష్టికర్త కేసీఆర్ అన్నారు. చిత్తశుద్ధితో పనులు చేస్తే విజయవంతమవుతాయని, బీఆర్ఎస్‌కు ప్రజల పట్ల నిబద్ధత ఉందన్నారు.





# రూ 1760 కోట్లు

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణలోనే అత్యధికంగా నగదు పట్టుకున్నట్లు ఈసీ వెల్లడిరచింది. మిజోరంలో ఎలాంటి నగదు దొరకలేదని, కానీ రూ.29.82 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నామని పేర్కొంది. తెలంగాణలో సీజ్ చేసిన నగదు మొత్తంలో రూ.225.23 కోట్ల నగదు రూపంలో ఉండగా, రూ.86.82 కోట్ల విలువైన మద్యం, రూ.103.74 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు, రూ.191.02 కోట్ల విలువైన బంగారం, వెండి, ఆభరణాలు, రూ.52.41 కోట్ల విలువైన ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధం చేసిన వస్తువుల ఉన్నట్లు ఈసీ అధికారులు వెల్లడిరచారు. వీటిని సీజ్ చేసినట్లు వివరించారు. ఎన్నికలు ముగిసేనాటికి ఈ గణాంకాలు మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

**8 కోట్ల చుట్టూ లెక్కలు**

మాజీ ఎంపీ, చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి ఇంట్లో ఈడీ సోదాలు కలకలం రేపాయి. వివేక ఇళ్లు, కార్యాలయాలపై ఏకకాలంలో దాడులు చేశారు ఈడీ, ఐటీ అధికారులు. వివేక్‌తోపాటు ఆయన బంధువులు, సన్నిహితుల ఇళ్లలోనూ తనిఖీలు చేస్తున్నారు. ఇవాళ తెల్లవారుజామున నుంచి సోదాలు చేశారు.హైదరాబాద్‌లోని బంజారాహిల్స్, సోమాజిగూడ తోపాటు మంచిర్యాల జిల్లా చెన్నూరు లోనూ ఈడీ సోదాలు కొనసాగుతున్నాయి. కేంద్ర బలగాలతో సోదాలు నిర్వహించారు ఈడీ అధికారులు. ఈనెల 15న.. వివేక్‌కు సంబంధించిన కంపెనీ ఉద్యోగులు చెన్నూరుకు 50 లక్షలు తరలిస్తూ హైదరాబాద్ రామంతాపూర్‌లో పట్టుబడ్డారు. ఇక.. వివేక్‌కు సంబంధించిన కంపెనీ నుంచి 8కోట్ల రూపాయల నగదు బదిలీపై కూడా కేసు నమోదు చేసిన ఈడీ.. తనిఖీలు చేపడుతోంది. ఆన్‌లైన్ లావాదేవీలు భారీగా జరిగినట్టు గుర్తించింది. హైదరాబాద్‌లో 8కోట్ల రూపాయలను ఆర్‌టీజీఎస్ ద్వారా బదిలీ చేసినట్టు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు అందింది. బీఆర్ఎస్ నేతలు ఈసీకి ఫిర్యాదు చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఎంక్వైరీ మొదలుపెట్టిన పోలీసులు... విశాఖ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్... బేగంపేట్‌లోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఖాతా నుంచి ట్రాన్స్‌ఫర్ చేసిన 8కోట్ల రూపాయలను ఫ్రీజ్ చేశారు సైఫాబాద్ పోలీసులు. దీనికి సంబంధించి ఈడీ, ఐటీ అధికారులు సమాచారం ఇచ్చారు. దీంతో ఇవాళ తెల్లవారుజాము నుంచి వివేక్ ఇళ్లు, ఆఫీసుల్లో ఈడీ అధికారులు తనిఖీలు చేశారు. ఈ నెల 13న ఉదయం 10గంటల 57నిమిషాలకు బేగంపేటలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్రాంచ్‌లో ఉన్న విశాఖ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఒక ఖాతా నుంచి.... బషీర్‌బాగ్‌లోని ఐడీబీఐ బ్యాంకుశాఖలోని విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఖాతాలోకి 8 కోట్ల రూపాయల నగదు బదిలీ అయినట్టు ఈడీ అధికారులు గుర్తించారు. తెల్లవారుజామున ఐదు గంటల నుంచి సోదాలు జరిగాయి. వివేక్ వెంకస్వామి ఇళ్లు, ఆఫీసులపై ఈడీ, ఐటీ దాడులను ఆయన అనుచరులు వ్యతిరేకిస్తున్నారు. చెన్నూలులోని వివేక్ ఇంటి దగ్గరకు భారీగా చేరుకున్న కార్యకర్తలు, అనుచరులు ఆందోళన చేస్తున్నారు. ఇందంతా రాజకీయ కుట్ర అని... ఇందులో బీఆర్ఎస్ హస్తం ఉందని వివేక అనుచరులను ఆరోపిస్తున్నారు. ఇటీవలే బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరారు వివేక్. చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఇక... ఈడీ, ఐటీ దాడుల్లో ఏమేమీ స్వాధీనం చేసుకున్నారు అన్నది తేలాల్సి ఉంది.వివేక్ వెంకటస్వామి సూటుబూటు సూట్‌కేసులతో వచ్చి ఇతర పార్టీ నేతలను కొనుగోలు చేస్తున్నారని బీజేపీ నేత బాల్కసుమన్ ఆరోపించారు. అంతేకాదు ఎన్నికల్లో డబ్బులు పంచేందుకు కూడా ప్రయత్నిస్తున్నారని ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ నేతల ఫిర్యాదుతో ఎన్నికల కమిషన్ రంగంలోకి దిగింది. వివేక్ కంపెనీకి సంబంధించిన ఉద్యోగులు డబ్బులతో పట్టుబడటం కూడా కలకలం రేపింది. దీంతో ఈడీ, ఐటీ శాఖలకు సమాచారం ఇచ్చారు. దీంతో ప్రస్తుతం ఈడీ, ఐటీ అధికారులు రంగంలోకి దిగి రైడ్స్ చేస్తున్నట్టు సమాచారం.

**అదిలాబాద్ లో 5 కోట్లు**

తెలంగాణలో ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. దీంతో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అన్ని పార్టీలు ఇప్పటికే పలు రకాల గిఫ్ట్ లతో పాటు విభిన్న రీతిలో నగదును అందజేస్తున్నారు. దీంతో పోలీసులు పటిష్ట నిఘా ఏర్పాటు చేశారు. ఇప్పటికే భారీ నగదును పోలీసులు స్వాధీనం చేసుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద మొత్తంలో పట్టుబడుతున్న నగదుతో పాటు బంగారం, బహుమతులను అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారు. అయితే, తాజాగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని రఫిక్ అనే వ్యాపార వేత్త, బీఆర్ఎస్ నాయకుడి ఇంట్లో భారీగా నగదును ఐటీ అధికారులు పట్టుకున్నారు.బీఆర్ఎస్ నేత ఇంట్లో సుమారు 5 కోట్ల రూపాయలకు పైగా నగదు పట్టు బడినట్టు ఐటీ అధికారులు పేర్కొన్నారు. డబ్బులు లెక్కించడం కోసం క్యాష్ కౌంటింగ్ మిషన్లను ఆదాయపు పన్ను శాఖ అధికారులు లోపలికి తీసుకెళ్లారు. ఎంత డబ్బును స్వాధీనం చేసుకున్నారు అనే విషయాన్ని అధికారులు ఇంకా ప్రకటించలేదు. ఉదయం నుంచి రఫిక్ జిన్నింగ్ మిల్లులో ఐటీ రైడ్స్ కొనసాగుతున్నాయి. ఈ డబ్బులు ఎక్కడ నుచి వచ్చింది అంటూ ఐటీ అధికారులు బీఆర్ఎస్ నేత రఫిక్ ను ప్రశ్నిస్తున్నారు.



# రుషి కొండపై అన్ని కోట్లా...

విశాఖపట్టణం, తెలంగాణ వీణ, విశాఖలోని రుషికొండలో నిర్మాణాలపై స్పష్టత వస్తోంది. అవి సీఎం క్యాంప్ కార్యాలయం, నివాసం కోసమేనని తెలుస్తోంది. దీనికి గాను వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినట్లు ప్రభుత్వం చెబుతోంది. ప్రభుత్వ వెబ్ సైట్ లో వివరాలు పొందుపరచడంతో ఈ విషయం బయటపడిరది. విలాసవంతమైన భవనాలు, ఆధునిక సౌకర్యాలతో చేపడుతున్న నిర్మాణాలు విషయంలో ప్రభుత్వం గోప్యత పాటిస్తూ వచ్చింది. కానీ కోర్టు ఆదేశాలతో వివరాలు వెల్లడిరచడం తప్పనిసరిగా మారింది. అంచనా వ్యయం కంటే 16% అధిక ధరలకు పనులు అప్పగించడం వెలుగులోకి వచ్చింది.చాలా రోజులుగా రుషికొండపై నిర్మాణాలు చేపడుతున్న సంగతి తెలిసిందే. పర్యాటక ఆనవాళ్లను లేకుండా చేసి.. అక్కడ ప్రభుత్వ భవనాల నిర్మాణం చేపడుతున్నారని గత కొద్దిరోజులుగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై న్యాయ స్థానాల్లో సైతం ఫిర్యాదులు వెల్లువెత్తాయి. కోర్టులో కేసులు పెండిరగ్ లో ఉన్నాయి. అయినా ప్రభుత్వం ఎక్కడా వెనక్కి తగ్గలేదు. తెరచాటు నిర్మాణాలు పూర్తి చేసింది. దీనిపై విపక్షాలు ఎన్ని రకాలు విమర్శలు చేసిన స్పందించిన దాఖలాలు లేవు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అయితే నేరుగా రిషికొండ వెళ్లి పరిస్థితిని తెలుసుకున్నారు. అక్కడ జరుగుతున్న నిర్మాణాలు పై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయినా సరే ప్రభుత్వం నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లేదు.అయితే ప్రభుత్వ జీవోలు విషయంలో హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇక్కడ జరుగుతున్న నిర్మాణాలు ఏంటి? వాటికి చేసిన ఖర్చు ఎంత? అన్నదానిపై జీవోలను ఆన్లైన్లో పెట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.దీంతో ప్రభుత్వం ఆ వివరాలను పెట్టడం అనివార్యంగా మారింది. రూ. 433 కోట్లు ఖర్చు చేసినట్లు స్పష్టం చేసింది. ఋషికొండ పునర్ అభివృద్ధి ప్రాజెక్టు పేరుతో ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ నుంచి తొలుత రూ.350.16 కోట్లు కేటాయించింది. వాటికి అదనపు కేటాయింపులు చేసింది. కళింగ, వేంగి, గజపతి, విజయనగర బ్లాకుల పేరుతో భారీ నిర్మాణాలు చేపట్టింది. అయితే తాజా ఖర్చుతో రూ.100 కోట్లు దాటితే న్యాయ సమీక్షకు వెళ్తామన్న ఉత్తర్వులను ప్రభుత్వమే ఉల్లంఘించింది.ప్రారంభంలో ఈ నిర్మాణాలను పర్యాటకంగా ప్రభుత్వం చూపించింది. తరువాత ఐఏఎస్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసింది. సీఎం క్యాంప్ కార్యాలయం ఏర్పాటుకు అనుకూలమంటూ నివేదిక తెప్పించుకుంది. ఈ ప్రాజెక్టు పనుల్లో భాగంగా తొలి దశలో రూ.92 కోట్లు కేటాయించారు. అయితే రూ.159 కోట్లకు మార్చారు. రెండో దశ పనులకు రూ.94.49 కోట్లు ఖర్చు చేశారు. మూడో దశలో రూ.112.76 ఓట్లుగా చూపారు. ఇందులో రహదారులు, తాగునీరు, విద్యుత్, మురుగు నీటిపారుదల పనులకు రూ.46 కోట్లు ఖర్చు పెట్టడం విశేషం. అయితే ఇది సొంత నిర్మాణాలు మాదిరిగా అత్యాధునిక టెక్నాలజీ, ప్రైవేట్ ఆర్కిటెక్చర్ సేవలను వినియోగించడం విశేషం. అయితే ఇన్నాళ్లు గోప్యత పాటించగా.. ఇప్పుడు బయటకు వెల్లడిరచడం.. వందల కోట్ల ఖర్చు చేయడం పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# విశాఖకు ఉజ్వల భవిష్యత్తు

విశాఖపట్నం తెలంగాణ వీణ, దేశంలోనే అత్యుత్తమ నగరాల్లో విశాఖపట్టణం ఒకటని, అన్ని రకాల వనరులూ కేంద్రీకృతమై ఉన్న ఈ నగరానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని నీతి ఆయోగ్ స్పెషల్ సెక్రటరీ అనా రాయ్ పేర్కొన్నారు. సమ్మిళిత ఆర్థిక విధానాలు, మిషన్ మోడ్ ప్రాజెక్టుల అమలు ద్వారా మరిన్ని ప్రయోజనాలు పొందేందుకు పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. విశాఖపట్టణం ఉమ్మడి జిల్లాలో ఉన్న అభివృద్ధి అవకాశాలు, సువిశాలమైన సముద్ర తీరం, పర్యాటక ప్రాజెక్టులపై జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పై ఆమె స్పందిస్తూ పలు సూచనలు చేశారు. బీచ్ టూరిజం, టెంపుల్ టూరిజంపై మరింత దృష్టి సారించాలని సూచించారు. విదేశీ పర్యాటకులను మరింత ఆకర్షించేలా, వారు ఇక్కడ ఎక్కువ రోజులు బస చేసేలా వినూత్న రీతిలో పర్యాటక ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని చెప్పారు.నీతి ఆయోగ్ గ్రోత్ హబ్ ప్రాంతీయ సమావేశం స్థానిక వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో నీతి ఆయోగ్ స్పెషల్ సెక్రటరీ అనా రాయ్, రాష్ట్ర ప్రణాళికా విభాగం సెక్రటరీ గిరిజా శంకర్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. విశాఖపట్టణం, విజయనగరం, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లు, జీవీఎంసీ కమిషనర్, సీతంపేట ఐటీడీఏ పీవో ప్రత్యక్షంగా పాల్గొనగా శ్రీకాకుళం, అనకాపల్లి, రాజమహేంద్రవరం, కాకినాడ, అల్లూరి సీతారామ రాజు, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టర్లు వర్చ్యువల్ విధానంలో పాల్గొన్నారు. ఆయా జిల్లాల్లో ఉన్న అభివృద్ధి అవకాశాలు, భవిష్యత్తు ప్రణాళికలపై ప్రజెంటేషన్లు ఇచ్చారు.



# 24 నుంచి యువగళం



రాజమండ్రి, తెలంగాణ వీణ, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ను పున:ప్రారంభానికి ముహూర్తం ఖరారయినట్లు సమాచారం. నవంబర్ 24 నుంచి లోకేష్ పాదయాత్ర పున:ప్రారంభించనున్నట్లు టీడీపీ నాయకులు చెబుతున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో తన తండ్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుతో లోకేష్ పాదయాత్రను నిలిపివేశారు. కోనసీమ జిల్లా రాజోలు మండలంలో ఈ పాదయాత్ర ఆగింది. తిరిగి అక్కడి నుంచే 24వ తేదీ పాదయాత్రను ప్రారంభిస్తారని తెలుస్తోంది. అయితే ముందుగా అనుకున్న దాని ప్రకారం ఈ యాత్ర ఇచ్చాపురం వరకు వెళ్లాల్సి ఉంది. అయితే పాదయాత్రలో మార్పులు చేసినట్లు సమాచారం. ఇచ్ఛాపురం బదులు విశాఖలోనే పాదయాత్ర ముగించే ఆలోచనలో ఉన్నట్లు టీడీపీ వర్గాలు తెలిపాయి. గతంలో చంద్రబాబు తన 'వస్తున్నా మీకోసం పాదయాత్ర'ను విశాఖలోనే ముగించారు. ఇదే సెంట్‌మెంట్‌తో లోకేశ్ కూడా విశాఖలోనే ముగించాలని అనుకుంటున్నారు. అదే ఖరారైతే ఆయన పాదయాత్ర పది, 12 రోజులు మాత్రమే కొనసాగే అవకాశం ఉంది. రానున్న ఎన్నికల కోసం పార్టీని సన్నద్ధం చేయాల్సిన బాధ్యత లోకేష్‌పై ఉండడంతో ఆయన తన పాదయాత్రను కుదించుకునే యోజనలో ఉన్నారని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. చంద్రబాబుపై సీఐడీ పోలీసులు మోపిన కేసులకు సంబంధించి, సుప్రీంకోర్టులో మంగళవారం తీర్పు వెలువడ వచ్చని టీడీపీ వర్గాలు ఆశిస్తున్నాయి. ఒక వేళ తీర్పు మరికొద్ది రోజులు జాప్యమైనా లోకేశ్ పాదయాత్ర 24నే ప్రారంభం అవుతుందని, ఇందులో మార్పేమీ ఉండబోదని టీడీపీకి చెందిన ముఖ్యనేత ఒకరు తెలిపారు. ఈ మేరకు పాదయాత్రకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నట్లు వెల్లడిరచారు. అయితే లోకేష్ పాదయాత్ర తిరిగి ప్రారంభమయ్య అంశంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉందినారా లోకేష్ యువగళం పాదయాత్రను ఈ ఏడాది జనవరిలో తన తండ్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం నుంచి ప్రారంభించారు. ఆ తర్వాత రాయలసీమలో పూర్తి చేసుకుని.. కోస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు వరకు కొనసాగింది. ఆ సమయంలో రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు ఒక్కసారిగా మారిపోయాయి. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయ్యారు. ఆ తర్వాత దాదాపు 50 రోజులకు పైగా జైల్లో ఉండాల్సి వచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో లోకేష్ పాదయాత్ర కోనసీమ జిల్లా రాజోలు మండలంలో ఆగింది. దీంతో లోకేష్ రాజమహేంద్రవరం, ఢల్లీకి పరిమితం అయ్యారు. ఆ తర్వాత పాదయాత్ర ప్రారంభించాలని భావించినా వాయిదా వేసుకున్నారు.యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇప్పటివరకు మొత్తం 2852.4 కిలోమీటర్ల దూరం నడిచారు. 208వ రోజు పొదలాడ, రాజోలు అసెంబ్లీ నియోజకవర్గం, కోనసీమ జిల్లా వద్ద పాదయాత్ర ఆగిపోయింది. చంద్రబాబు అరెస్టుతో ఆగిపోయిన పాదయాత్రను తిరిగి ప్రారంభించాలని లోకేస్ నిర్ణయించారు. అయితే ముందుగా అనుకున్న ఇచ్ఛాపురం వరకు కాకుండా విశాఖలోనే పాదయాత్రను ముగించే ఆలోచనలో ఉన్నారు. ఎన్నికలకు ఎంతో సమయం లేకపోవడంతో నారా లోకేష్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. విశాఖలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి అక్కడితో పాదయాత్ర ముగించాలని నారా లోకేష్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## మత్స్యకారులకు
# 164 కోట్లు విడుదల



తెలంగాణ వీణ, అంబేద్కర్ కోనసీమ , కాకినాడ జిల్లాల్లోని మత్స్యకార కుటుంబాలకు ఏపీ ప్రభుత్వం మంగళవారం నిధులు విడుదల చేసింది. ఓఎ న్జీసీ పైప్ లైన్ ద్వారా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారకుటుంబాలకు సీఎం జగన్ నిధులు విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని సూళ్లూరుపేటలో జరుపుకోవాలని అనుకున్నా, వర్షాల తాకిడితో అక్కడికి చేరుకునే పరిస్థితి లేక, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిధులు విడుదల చేస్తున్నట్లు జగన్ తెలిపారు. తాడే పల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ పద్ధతిలో బటన్ నొక్కి మొత్తం 23,458 కుటుంబాలకు రూ.161.86 కోట్లను ఖాతాల్లో జమ చేశారు. పైప్ లైన్ కారణంగా ఉపాధి కోల్పోయిన మత్స్యకారులకు నెలకు రూ.11,500 చొప్పున 6 నెలలకు రూ.69,000 అందనుంది. ఓఎన్జీసీ పైపులైన్ నిర్మాణం వల్ల, జరుగుతున్న తవ్వకాల వల్ల ఉభయ గోదావరి జిల్లాల్లో, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో 16,408 మంది మత్స్యకారుల కుటుంబాలకు, కాకినాడ జిల్లాలో మరో 7,050 మంది, మొత్తంగా 23,458 మంది మత్స్యకారుల కుటుంబాలకు కలిగిన నష్టాన్ని భర్తీ చేస్తున్నట్లు సీఎం జగన్ తెలిపారు. మత్స్యకారులకు పరిహారం విషయంలో ఓఎన్జీసీతో మాట్లాడి 3 దశలో రూ.323 కోట్ల పరిహారం ఇప్పటికే ఇప్పించినట్లు చెప్పారు. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు రూ.161 కోట్ల నాలుగో విడత నిధులను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. మొత్తంగా రూ.485 కోట్ల పరిహారం అందించినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఓఎన్జీసీ అధికారులకు ప్రభుత్వం తరఫున సీఎం కృతజ్ఞతలు తెలిపారు.నిధుల విడుదల సందర్భంగా చంద్రబాబుపై సీఎం జగన్ విమర్శలు చేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో మత్స్యకార కుటుంబాలకు తోడుగా ఉండాలన్న ఆలోచన కనీసం చేయలేదని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక, ప్రత్యేక దృష్టి సారించి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి డబ్బులు ఇప్పించుకోగలిగినట్లు చెప్పారు. మత్స్యకారులకు మంచి చేయడంలో తాము ముందుంటామని, ఎప్పుడూ వారికి అండగా ఉంటామని స్పష్టం చేశారు.విశాఖ ఫిషింగ్ హార్బరులో సోమవారం ప్రమాదం జరిగిన వెంటనే స్పందించినట్లు సీఎం జగన్ తెలిపారు. బోట్లు దగ్ధమయ్యాయని తెలియగానే, బాధిత మత్స్యకారులకు సాయం అందేలా చర్యలు చేపట్టామన్నారు. దగ్ధమైన బోట్ల విలువ లెక్కగట్టి 80 శాతం ప్రభుత్వమే ఇచ్చేలా ఆదేశాలిచ్చినట్లు పేర్కొన్నారు. ఆ సాయం కూడా మంగళవారమే అందేలా మంత్రులు, అధికారులకు నిర్దేశించినట్లు చెప్పారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.షెడ్యూల్ ప్రకారం, తిరుపతి జిల్లా వాకాడు మండలం రాయదరువు వద్ద ఫిష్ ల్యాండిరగ్ సెంటర్‌కు, పులికాట్ సరస్సు ముఖద్వారం పునరుద్ధరణ పనులు సహా మరికొన్ని పనులను సీఎం జగన్ మంగళవారం ప్రారంభించాల్సి ఉండగా పర్యటన వాయిదా పడిరది. ఈ కార్యక్రమాన్ని వీలును బట్టి ఈ నెలాఖరులోనో, వచ్చే నెలలోనో చేపడతామని ప్రకటించారు.

## సముద్రంలో ఇద్దరు మత్స్యకారులు గల్లంతు



కాకినాడ ,తెలంగాణ వీణ, సముద్రంలో మత్స్యకారులు ఇద్దరు గల్లంతుఅయ్యారు. మత్స్యకారుల దినోత్సవం రోజునే ఇద్దరు మత్స్యకారులు గల్లంతు కావడం దురదృష్టకరంగా భావిస్తున్నారు. సూర్యాపేటకు చెందిన గరికెన సత్తిరాజు (56), దుమ్ములపేటకు చెందిన మైలపల్లి కృప దాసు (35). సోమవారం సాయంత్రం వాతావరణం బాగుందని ఐదుగురు చేపల వేటకు సముద్రంలోకి పోయారు. ఒక్కసారిగా పెను గాలులు వీచడంతో వారి బోటు బోల్తా పడిరది. ముగ్గురు క్షేమంగా ఒడ్డుకు చేరుకున్నారు. ఇద్దరు గల్లంతయ్యారు.అత్తను హతమార్చిన అల్లుడువిశాఖపట్నం విశాఖ పెందుర్తిలో దారుణం జరిగింది. ఆవేశంలో అత్తను అల్లుడు చంపాడు. చిన్న ముషిడివాడ గణేష్ నగర్ ప్రాంతంలో ఘటన జరిగింది. మృతులు దొగ్గ లక్ష్మి (57). అల్లుడు కే. సన్యాసినాయుడు. మృతురాలికి సొంత అల్లుడే కాక తమ్ముడు కూడా. మృతురాలు దోగ్గ లక్ష్మికి ముగ్గురు కుమార్తెలు వున్నారు. ఒక కుమార్తెను సన్యాసినాయుడు పెళ్లి చేసుకున్నాడు. గత కొంతకాలం నుండి తన భార్య అత్తవారి ఇంటి దగ్గర ఉండి పోవడంతో తరచుగా అత్తతో తరచు ఘర్షణ పడేవాడని స్థానికులు అంటున్నారు. మధ్యాహ్నం ఎవరూ లేని సమయంలో అత్త ఇంటికి వచ్చి అత్తతో గొడవ దిగాడు. ఘర్షణలో మృతురాలు దొగ్గ లక్ష్మి క్రింద పడిపోవడంతో తలకు తీవ్ర గాయంతో మృతి చెందింది.

## సీఎం తిరుపతి జిల్లా పర్యటన రద్దు

సూళ్లూరుపేట,తెలంగాణ వీణ, భారీ వర్షం కారణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరుపతి జిల్లా పర్యటన రద్దు అయింది. మంగళవారం నాడు తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని మాంబట్టు వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు చేశారు. మత్యకార దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఈ రోజు బహిరంగ సభలో పాల్గొని ఈ ప్రాంత మత్యకారుల అభివృద్ధి కోసం సుమారు 150 కోట్ల రూపాయలు తో కొన్ని ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయాల్సి వుంది. అయితే, రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా అధికారులు ముఖ్యమంత్రి పర్యటన రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు.

## చిత్తూరు జిల్లాలో దారుణం.. మహిళను తగలబెట్టిన దుండగులు

చిత్తూరు,తెలంగాణ వీణ, : చిత్తూరు జిల్లా సోమల మండలంలో దారుణం జరిగింది. సోమల జగనన్న కాలనీ సమీపంలో గుర్తుతెలియని మహిళ మృతదేహన్ని మంగళవారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులు పరిశీలించగా మహిళను పెట్రోల్ పోసి కాల్చి చంపినట్లు గుర్తించారు. సగం శరీరం కాలిపోవడంతో గుర్తుపట్టలేని స్థితిలో మృతదేహం ఉంది. సంఘటన స్థలంలో మద్యం బాటిళ్లు గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## దొంగను పట్టుకున్న పోలీసులు

కర్నూలు,తెలంగాణ వీణ, సాధారణంగా ఎక్కడ చూసినా పోలీసులపై విమర్శలు ఎక్కువగా వినిపిస్తూ ఉంటాయి. తమను అనవసరంగా కొట్టారని, తిట్టారని, లంచం అడిగారని, బాధితులకు కాకుండా నిందితులకు కొమ్ముకాస్తున్నారని.. ఇలాంటి విమర్శలను తరచుగా వింటూనే ఉన్నాం.. అనేకం చూస్తున్నాం. అయితే నంద్యాలలోని పోలీసులు ఈ కామెంట్స్ కు భిన్నంగా వ్యవహరించారు. వృద్ధురాలికి అండగా నిలిచి 24 గంటల్లో న్యాయం చేసి శభాష్ అనిపించుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..వృద్ధాప్యం, అల్జీమర్స్ కారణంగా ఆటోలో బంగారునగల బ్యాగ్ మరచిపోయింది ఓ వృద్ధురాలు. ఆటోలో బంగారు నగలు ఉన్న విషయం తెలుసుకొని అదృష్టం కలిసి వచ్చింది అనుకొన్నాడు ఆటో డ్రైవర్. అయితే వృద్ధురాలు కుటుంబ సభ్యులతో కలిసి ఆటోలో మరచిపోయిన బ్యాగ్ విషయం పోలీసులకు ఫిర్యాదు చెయ్యడంతో వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. సీసీ కెమెరాల ఆధారంగా ఆటోను గుర్తించి ఆటో డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని బంగారు నగలు స్వాధీనం చేసుకున్నారు. మిస్ అయిన నగలు కొన్ని గంటల్లోనే పోలీసులు బాదితులకు ఇవ్వడంతో ఫుల్ ఖుషి అయ్యారు బాధితులు.

# తమిళనాడుతో పులికాట్..వివాదం



నెల్లూరు, తెలంగాణ వీణ, తమిళనాడు, కర్ణాటక మధ్య కావేరి జలాల విషయంలో నిత్యం వివాదాలు, ఘర్షణలు చూస్తూనే ఉన్నాం. అలాగే ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మధ్య పులికాట్ సరస్సు(ప్రళయ కావేరి) వేదికగా ఇలాంటి పరిస్థితే ఉంటుంది. పులికాట్ మొత్తం విస్తీర్ణం 640 చదరపు కిలోమీటర్లు. అందులో 84 శాతం ఆంధ్రప్రదేశ్ లోనే ఉండగా మిగిలిన 16 శాతం తమిళనాడులో ఉంటుంది. అది ఇప్పుడు 240 కిలోమీటర్లకు కుంచించుకు పోయింది. భూభాగం ఏపీలో ఎక్కువగా ఉన్నా నీటి శాతం తమిళనాడులో ఎక్కువగా ఉంది. ఎంత అంటే తమిళనాడు భూభాగంలో సరస్సులో నీటి శాతం 80 శాతం ఉంటే కేవలం 20 శాతం మాత్రమే ఆంధ్రప్రదేశ్ భూభాగంలో ఉంది. అందుకు కారణం సముద్రాన్ని అనుకుని ఉన్న పులికాట్ ఉప్పునీటి సరస్సుకు జీవమైన నీరు వచ్చేది సముద్రం నుంచే. గతంలో సహజ సిద్ధంగా ఉండే ముఖ ద్వారాల నుంచే అవి కాస్త పూడికతో నిండిపోవడంతో సరస్సులో నీటి శాతం తగ్గిపోయింది. ఒకప్పుడు నిత్యం నీటీతో నిండిపోయి ఉండే ఈ సరస్సు ఏపీలో ఏడారిలా మారిపోయింది. నీరు పుష్కలంగా ఉంటే మత్స్య సంపద విరివిగా ఉంటుంది. పులికాట్ సరస్సుపై ఆధారపడి లక్షలాది మంది జాలర్లు జీవిస్తున్నారు. ప్రస్తుతం వీరందరికి ఉపాధి లేకుండా పోయింది. తమిళనాడు తీరంలో ఉండే ముఖద్వారాలను మాత్రం ఏటా అక్కడి ప్రభుత్వం పూడిక తీయిస్తోంది. దీంతో అక్కడ నీటి సామర్థ్యం ఉంటోంది. ఏపీలో మాత్రం పూడిక తీత జరగడం లేదు. ఎన్నికలొచ్చిన ప్రతిసారి సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఇదొక ఎన్నికల ప్రచారాస్త్రంగా మారుతోందే తప్ప పరిష్కారం మాత్రం లేదు. గత ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి తమ ప్రభుత్వం వస్తే పూడిక తీత చేపడతామని హామీ ఇచ్చారు. అది ఇప్పుడు ఆచరణలోకి రాబోతోంది. మత్స్యకారుల కుటుంబాల ఏళ్లనాటి కలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అడుగులు ముందుకు వేస్తూ పులికాట్ సరస్సు ముఖద్వారాల పూడిక తీత శంఖస్థాపన చేయనున్నారు.. ఇందుకోసం 122 కోట్ల రూపాయల నిధులను కేటాయించారు. అలాగే సూళ్లూరుపేట లోని కాలంగి నది పై 35 కోట్ల రూపాయల నిధులు తో నూతన బ్రిడ్జి నిర్మాణం కు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమానికి హాజరవుతున్నారు సీఎం జగన్మోహన్ రెడ్డి.ప్రతియేటా నైజీరియా, బర్మా, కజకిస్తాన్, పాకిస్తాన్ నుంచి డిసెంబర్ నెలలో విదేశీ పక్షులు ఇక్కడకు వలస వస్తాయి. సమీపంలోని పక్షుల విడిది కేంద్రం నెలపట్టుకు వచ్చే విదేశీ పక్షులు పులికాట్ లో ఆహారం కోసం వస్తాయి. కొన్ని నెలల పాటు సంతానోత్పత్తి చేసుకుని మళ్లీ తిరిగి వెళతాయి. గత కొన్నేళ్లుగా పులికాట్ లో నీటి జాడ లేని కారణంగా పక్షుల సంఖ్య గణనీయంగా తగ్గింది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ముఖ ద్వారాల పూడిక తీత పూర్తయితే ఏపీలోని పులికాట్ భూభాగంలో నీరు పుష్కలంగా ఉంటుంది. మత్స్య సంపద పెరిగి మత్స్యకార కుటుంబాలకు ఉపాధి పెరగడమే కాకుండా పక్షులకు కూడా ఆహారం దొరుకుతుంది.భారత దేశం అంతరిక్ష ప్రయోగాల కోసం రాకెట్లను ప్రయోగించే శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం ఉండేది పులికాట్ లేక్ లోనే. పులికాట్ మధ్యలో అనేక దీవులు ఉన్నాయి. అందులో ఉన్న ఒక దీవి శ్రీహరికోట. గురుత్వాకర్షణ తక్కువగా ఉన్న ప్రాంతం కావడంతో 1979 లో ఇక్కడ అంతరిక్ష ప్రయోగ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

## సంక్షేమ పథకాల సృష్టికర్త కేసీఆర్..



తెలంగాణ వీణ , మీర్ పేట్: అడగనిదే అమ్మైనా అన్నం పెట్టదు అంటారు, అలాంటిది ఎవ్వరు అడగకుండా, ఎక్కడా ధర్నాలు, రాస్తారోకోలు చెయ్యకుండానే, ఏ రాష్ట్రంలో లేని ఎన్నో సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి, వాటిని విజయవంతంగా అమలు చేస్తూ, పేదప్రజలకు అండగా నిలిచిన కేసీఆర్ ని మూడవసారి ముఖ్యమంత్రిని చేస్తాం అంటూ, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు మీర్ పేట్, శ్రీనివాసనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు తమ సంపూర్ణ మద్దతు తెలుపారు.ఈ సందర్భంగా మీర్ పేట్ లో ప్రచారం చేస్తున్న ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని శ్రీనివాస నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ఆధ్వర్యంలో, మర్యాదపూర్వకంగా కలిసారు. తమ కాలనీ వాళ్లకు ఏ అవసరం వచ్చినా ఆదుకునే గొప్ప మనసున్న నాయకుడు, పేదలను BLR ట్రస్ట్ ద్వారా సహాయపడుతున్న బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి, ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తాం అంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

### భవిష్యత్ తరాల కోసం బిఆర్ఎస్
## పార్టీని గెలిపిస్తామంటున్న సీనియర్ సిటిజన్స్



తెలంగాణ వీణ , ఉప్పల్: ఉప్పల్ డివిజన్ లోని సూర్యనగర్ కమ్యూనిటీ హాల్లో గోల్డెన్ బోర్డ్స్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వారు తమ కాలనీలోని పలు సమస్యల గురించి విన్నవిస్తూనే, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ చాలా అభివృద్ధి చెందిందన్నారు. ఒకప్పటి తెలంగాణకు ఇప్పటి తెలంగాణకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి అయితే భవిష్యత్ తరాలకు మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి గారి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, తనకు మద్దతు తెలిపిన అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నింటినీ ఎన్నికల తర్వాత పూర్తి చేస్తామంటూ, అందుకు ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.


## జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్‌లోకి బారీ చేరికలు...

తెలంగాణవీణ, జవహర్ నగర్ ; జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముదిరాజ్ కుటుంభాలతో పాటుపలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ లో చేరారు. ఆరవ, ఏడు డివిజన్ పరిధిలో ని ముదిరాజ్ కుటుంబాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ లోకి చేరారు. మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి చామకూర మహేందర్ రెడ్డి పార్టీ కండువాలతో వారిని ఆహ్వానించారు. మెట్టు వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ , పార్టీ అధ్యక్షులు కొండల్, డివిజన్ కార్పొరేటర్లు పల్లపు రవి, మెట్టు ఆశకు మారిలు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. బిజెఆర్ నగర్ ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు నరబోయిన కనకయ్య, ఉపాధ్యక్షులు ముప్పుడి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఏరపుల పద్మారావు, పండుగ శేకర్, సహాయ కార్యదర్శి చికోటి కన్నా సభ్యులు వెంకటేష్, బోయిన బాలరాజు, పాండు, రాజు, వీరాస్వామి,బి బబ్లు, వెంకటేష్ డి రవీందర్, ఆనందు, వెంకటేష్, యాల రాములు, శేకర్, శంకర్, మేడ లక్ష్మి, దుర్గ మరియు ముదిరాజ్ సంఘనాయకులు పాల్గొన్నారు. బిజెఆర్ నగర్ కమిటీ అధ్యక్షులు రౌతు అశోక్, ఉపాధ్యక్షులు సాయికుమార్, కనకయ్య , అబ్బు పండుగ శేఖర్, పేసర్ వెంకటేష్, ఆంజనేయులు,, బబ్లు, కన్నా, వెంకట్ రెడ్డి శ్రీకాంత్, గొల్ల రాజు, రాజేందర్, ఆనందు ప్రభాకర్లు బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. తమ కాలనీలో నెలకొన్న సమస్యలను మంత్రి మల్లారెడ్డి పరిష్కరించాలనీ, నీటిసమస్య, జీవో నెంబరు 58 కింద పట్టాలు మంజూరు, కరోనా సమయంలో ఆదుకున్నందుకు, వరద బాధితులకు సహాయం చేసినందుకు,లోవోల్ట్ కరెంటు సమస్య తీర్చినందుకు, డ్రైనేజీ పనులు,సీసీ రోడ్డు వేసినందుకు పెన్షన్లు ఇప్పినందుకు కృతజ్ఞతగా పార్టీలో చేరినట్లు తెలిపారు.



# ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేశాం నియోజకవర్గాన్ని అగ్ర స్థానంలో నిలిపాం

- బీ ఆర్ ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్





తెలంగాణవీణ,సికింద్రాబాద్ ; సికింద్రాబాద్ ప్రజల సమస్యల పరిష్కారానికై పూర్తి అవగాహనతో ప్రణాళికా బద్ధంగా, వ్యూహాత్మకంగా వ్యవహరించామని, ఫలితంగా పదేళ్ళ వ్యవధిలోనే ఎన్నో సమస్యలు పరిష్కరంయ్యాయని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ నియోజకవర్గ బీ ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సితాఫల మండీ డివిజన్ పరిధిలో స్థానిక కార్పొరేటర్ సామల హేమ తో కలిసి మంగళవారం విస్తృతంగా పర్యటించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి, టీ ఆర్ టీ క్వార్టర్స్ లో ఉప్పలమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సితాఫలమండీ ప్రాంతం రూపాన్ని మార్చిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. సితాఫలమండీ లో జూనియర్, డిగ్రీ కాలేజిలను ఏర్పాటు చేయడంతో పాటు వాటికి రూ.30 కోట్లతో కొత్త భవనాలను నిర్మిస్తున్నామని తెలుపారు. కుట్టి వెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రి కొత్త భావంల నిర్మాణం పనులు ప్రరంభిచామని, సెట్విన్ కేంద్రం ఏర్పాటుతో శిక్షణ, స్వయం ఉపాధికి బాటలు వేశామని తెలిపారు. వార్డ్ కార్యాలయం, ఫంక్షన్ హాల్స్ నిర్మాణ వతని పనులు తమ హయంలో చేపట్టామని తెలిపారు. సికింద్రాబాద్ పరిధిలో మంచి నీటి సమస్యలు, సివరేజి సమస్యలు పరిష్కారం అయ్యాయి. గతంలో తొలుత సికింద్రాబాద్ కు కృష్ణ జలాలను మళ్ళించే ప్రాజెక్ట్ ను 2006 లో చేపట్టామని, 2014 జూన్ నాటికీ సికింద్రాబాద్ కు 55 ఎం ఎల్ డీ సామర్ధ్యం కలిగిన నీటిని సరఫరా చేసే పరిస్థితి ఉండేదని, దాని సామర్ధ్యం ప్రస్తుతం 18 ఎం ఎల్ డీలకు అదనంగా సుమారు 73 ఎల్ ఎల్ డీ లకు చేరిందని తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో మంచి నీటి సరఫరా పెంచేందుకు మారేడుపల్లి, తార్నాక, శాంతీ నగర్ రిజర్వాయర్ లను కొత్తగా సుమారు రూ.34 కోట్ల ఖర్చుతో నిర్మించామని, 10 నుంచి రిజర్వాయర్ ల సంఖ్యను 13 కు పెంచామని, అంబర్ నగర్ ప్రాంతంలో రోజు నీటి సరఫరా చేపడుతున్నామని, 310 కిలో మీటర్ల పైప్ లైన్ల సమర్ధం నుంచి 356 కిలో మీటర్లకు విస్తరించామని తెలిపారు. 12 254 మందికి ఒక్క రూపాయి కనెక్షన్ లను అందిస్తున్నామని తెలిపారు. 2014 జూన్ నాటికి 38,912 కనెక్షన్ లు ఉండగా, వాటి సంఖ్యా 43 319 కు చేరిందని తెలిపారు. 20 కిలో లీటర్ల నెలసరి ఉచిత మంచి నీటి సరఫరా పథకంలో భాగంగా ఏకంగా 26,437 మందికి ఉచిత నీటి సరఫరా చేపదుతున్నామని, పైగా తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి సికింద్రాబాద్ పరిధిలో అడ్డగుట్ట, తార్నాక, మెట్టుగూడ, సితాఫలమండీ, బౌద్ద నగర్ డివిజనల పరిదుల్లోని వివిధ కాలనీలు, బస్తీలు, ఇతరత్రా కేంద్రాల్లో కలిపి సుమారు 180 పవర్ బోరింగ్ లను ఏర్పాటు చేసామని తెలిపారు. అన్ని రంగాల్లో సికింద్రాబాద్ ను అగ్ర స్థానంలో నిలిపిన తమ విజయం సునాయాసమని, ఎక్కువ మెజారిటీ తో హ్యాట్రిక్ సాధించాలని భావిస్తున్నామని తెలిపారు. సితాఫలమండీ లోని తమ కార్యాలయం రోజు ప్రజలకు సేవలు అందించేలా జాగ్రత్తలు తీసుకొన్నామని, తాము సైతం నిత్యం కార్యాలయంలో అందుబాటులో ఉన్నామని తెలిపారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తో పాటు కార్పొరేటర్ సామల హేమ, నాయకులు పాల్గొన్నారు. ఎరుకల బస్తీ, టీ ఆర్ టీ క్వార్టర్స్, బీదల బస్తీ, సితాఫలమండీ, ప్రాంతాల్లో పర్యటించారు.

**పద్మారావు కు వివిధ కుల సంఘులా ఏకగ్రీవ మద్దతు**

సికింద్రాబాద్ :

డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ కు వివిధ సంఘాలు, సంస్థలు, తటస్తులు నుంచి మద్దతు లభిస్తోంది. వివిధ వర్గాలకు చెందిన వారు పద్మారావు గౌడ్ ను కలిసి ఆయనకు ఎన్నికల్లో బేషరతుగా మద్దతు తెలుపుతున్నారు.

**నాయి బ్రాహ్మణులకు ప్రోత్సాహం**

ఈ క్రమంలో తెలంగాణా నాయి బ్రాహ్మణా సంఘం ప్రథినిధుల సమావేశం మంగళవారం శ్రీనివాస్ నగర్ కాలనీ లోని సంఘం కార్యాలయంలో జరిగింది. సంఘం అధ్యక్షు జె.రాంబాబు నాయి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఓంప్రకాష్ నాయి. కోశాధికారి శంకర్ నాయి. గౌరవాధ్యక్షుడు మనోహర్ నాయి, నేతలు హరినాద్. కే.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి హాజరైన డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ ను సంఘం నేతలు ఘనంగా సత్కరించారు. గత పదేళ్లుగా సికింద్రాబాద్ లో నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి పద్మారావు గౌడ్ కృషి చేశారని పేర్కొంటూ, ప్రస్తుత ఎన్నికల్లో పూర్తి మద్దతు నిస్తామని రాంబాబు నాయి తదితరులు ప్రకటించారు. ఈ మేరకు ఓ తీర్మానాన్ని పద్మారావు గౌడ్ కు అందించారు. వారికీ పద్మారావు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. నాయి బ్రాహ్మణులను ప్రోత్సహిస్తున్నామని, వారి సాధక బాధకల్లో భాగస్వామ్యమవుతున్నానని పేర్కొన్నారు.

**విశ్వబ్రాహ్మణుల సంఘం మద్దతు...**

తెలంగాణా విశ్వ బ్రాహ్మణ సంఘం, పార్సిగుట్ట విభాగం అధ్యక్షుడు ఎల్లగారి శ్రీహరి చారి నేతృత్వంలో ప్రతినిధులు రాఘవా చారి, పెంటాద్రి, భాస్కర్, రమణా చారి తదితరుల బృందం మంగళవారం పద్మారావు గౌడ్ ను సికింద్రాబాద్ లో కలిసి తమ మద్దతును ప్రకటించింది. ఈ మేరకు తమ సంఘం సమావేశంలో ఆమోదించిన తీర్మానాన్ని పద్మారావు గౌడ్ కు శ్రీహర చారి తదితరులు అందజేశారు. వారికీ పద్మారావు గౌడ్ కృతజ్ఞతలు తెలిపి వారి సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో ని ప్రభుత్వం బీ సీ కులాల సంక్షేమానికి ప్రాముఖతను కల్పిస్తోందని, తాను సైతం వ్యక్తిగతంగా తన వంతు సహకారాన్ని అందిస్తున్నానని పేర్కొన్నారు. హ్యాట్రిక్ సాధించడంలో అన్ని వర్గాలు కృషి చేయాలనీ పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

**పద్మారావు కే గౌడ్ సంఘం మద్దతు...**

డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ కు సికింద్రాబాద్ నియోజకవర్గ గౌడ్ సంఘం మద్దతు ప్రకటించింది. ఈ మేరకు తమ కార్యవర్గ సమావేశంలో ఆమోదించిన తీర్మానాన్ని సంఘం అధ్యకుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పద్మారావు గౌడ్ ను మంగళవారం కలిసి అందించారు. సికింద్రాబాద్ లో ప్రభుత్వ జూనియర్ కాలేజి, డిగ్రీ కాలేజీ ఏర్పాటు వంటి వివిధ చర్యల ద్వారా పేద, మధ్య తరగతుల వారు, బీ సీ కులస్తులు విద్యాభ్యాసం చేసే అవకాశాన్ని పద్మారావు గౌడ్ కల్పించారని, ప్రజల కష్ట సుఖాల్లో భాగస్వామ్యమవుతూ నిరంతరం అందుబాటులో ఉంటున్నందునే ఆయనకు మద్దతు తెలుపుతున్నామని స్పష్టం చేశారు. సంఘం నేతలు గంగాపురం ఆంజనేయులు గౌడ్, దుబ్బాక రాజేశ్వర్ గౌడ్, లింగం గౌడ్, నర్సయ్య గౌడ్, సురేష్ గౌడ్, కుమార స్వామి, మానస, రేణుక, బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. వారికి పద్మారావు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. మున్ముందు రోజుల్లో కూడా గౌడ కులాల సంక్షేమానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# మల్లాపూర్ డివిజన్‌లో సీపీఐ, కాంగ్రెస్ నేతలు విస్తృత ప్రచారం..



తెలంగాణవీణ, ఉప్పల్ ; బీజేపీతో,ఎంఐఎం లతో బీఆర్ఎస్ కు రాజకీయ ఒప్పందం ఉన్నదని, సెక్యూలరిజం పరిరక్షణకు కృషిచేసే కాంగ్రెస్ కు ఓటేద్దామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. ఎస్. బోస్ పిలుపునిచ్చారు. సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో మల్లాపూర్ డివిజన్ లోని గోకుల్ నగర్, సూర్య నగర్, బ్యాంక్ కాలనీ, ఓల్డ్ మల్లాపూర్, శక్తి సాయి నగర్ కాలనీలలో కరపత్రాలను ఓటర్లకు పంచుతూ ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా చేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్ మాట్లాడుతూ స్వేచ్ఛాయుత ఆలోచన,మతపరమైన భావనలకు ప్రత్యామ్నాయంగా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలలో సెక్యులర్ భావాలను పెంపొందించటంలో కాంగ్రెస్,కమ్యూనిస్టులు ముందున్నారని వారు ఉద్ఘాటించారు. కానీ, మతతత్వంతో ముడిపడిన బీజేపీ తో బీఆర్ఎస్ లోపాయికారీగా కలవడం రాష్ట్ర ప్రజలకు తీవ్ర నష్టమని వారు అన్నారు. రాష్ట్రంలో బీజేపీతో కయ్యం... ఢిల్లీ లో బీజేపీతో స్నేహ బంధం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కనబర్చిన తీరును ప్రజలు గమనించారని, చైతన్యవంతులైన తెలంగాణ ఓటర్లు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో అవినీతి బీఆర్ఎస్, మతోన్మాద బీజేపీ లకు చరమగీతం పాడటానికి సిద్ధంగా ఉన్నారని వారు విమర్శించారు.రాష్ట్ర ఖజానాను దోచిన డబ్బులో బీఆర్ఎస్ తో పాటు బీజేపీ కి వాటా ఉందని, అందుకే కేవలం ప్రతిపక్ష పార్టీలపైనే ఈడీ, ఐటీ దాడులు జరుగుతున్నాయనడానికి నిదర్శనమని వారు ఆరోపించారు. దేశానికి కమ్యూనిస్టులు,కాంగ్రెస్సే ప్రత్యామ్నాయమని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. సీపీఐ బలపర్చిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుముల పరమేశ్వర్ రెడ్డి విజయంలో తోడుగా ఉంటూ, ఎన్నికల ప్రచారంలో పాల్గొని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని వారు స్పష్టంచేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ కార్యదర్శి జీ.దామోదర్ రెడ్డి,సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు,ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్, సీపీఐ కాప్రా కార్యదర్శి లక్ష్మీ నారాయణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెల్లం గట్టయ్య, రాజు గౌడ్ .బాలరాజు గౌడ్, కప్పర సాయి గౌడ్, మధు సుదన్ రెడ్డి, ఫసియొద్దిన్, నెమలి అనిల్,సీపీఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు ఎన్. నర్సింహా, ఎల్లయ్య, భిక్షపతి, నర్సింగ్ రావు, కృపాకర్, గిరి బాబు,నరహరి, బాబు, మల్లయ్య,రమాదేవి, సౌమ్య, మల్లమ్మ, తులసి, మరియమ్మ,పర్వతాలు, ప్రభాకర్ రెడ్డి , రవి, బెల్లం కృష్ణ,ఐలయ్య,మహిళా సీనియర్ నాయకురాలు నిర్మల గారు,మున్నీ బేగం గారు, తైరు బేగం తదితరులు పాల్గొన్నారు.

# వరద ముప్పు ప్రాంతాల సమస్యను పరిష్కరిస్తా

**-ఏనుగు సుదర్శన్ రెడ్డి**

తెలంగాణవీణ, కీసర ; మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపల్ అధ్యక్షులు వేణుగోపాల్ ఆధ్వర్యంలో మేడ్చల్ బీజేపీ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. సత్యనారయణ కాలనీ,శిల్పా నగర్, ఎస్వీ నగర్,విజయపురి కాలనీ,సింహపురి కాలనీ,బాలజీ నగర్ వెస్ట్ గాంధి నగర్,ఈస్ట్ గాంధి నగర్,నేతాజీ నగర్,రాజ్ సుఖ్ నగర్,రాంపల్లి చౌరస్తా రోడ్ నుండి శివాలయం రోడ్ లో రోడ్ షో , బైక్ ర్యాలీ నిర్వహించారు. ద్విచక్ర వాహనాలతో ప్రజా సంకల్పయాత్ర ర్యాలీ చేప ట్టారు. ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నాగారం వరద ముప్పు ప్రాంతాల సమస్య పూర్తి బాధ్యత తనదేనని ప్రజలకు వాగ్దానం ఇచ్చారు. ఆశయంతో ఉన్న వాడిని ఎన్నుకుంటే సమస్యలు అనేవి ఉండవని ఆశతో ఉన్న వారిని ఎన్నుకుంటే సమస్యలు ఎప్పటికీ పరిష్కారం కావన్నారు. సమస్యలు పరిష్కారం కావాలంటే బీజేపీ కమలం పువ్వు కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.



## ఆలోచించకుండా ఓటు వేసి వృధా చేసుకోవద్దు

**సింగరేణి నిర్వాసితులకు బీఆర్ఎస్ సర్కార్‌లోనే న్యాయం**

**సిరిపురం బ్యారేజీని టూరీజంగా తీర్చిదిద్దుతా**

**కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి..సంక్షేమ ఫలాలు సాధ్యం**

**ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్**



తెలంగాణ వీణ, మంథని : ఎన్నికలు వస్తే ఆగమై ఆలోచన చేయకుండా ఓటు వేసి వృధా చేసుకోవద్దని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా మంగళవారం మంథని మండలం అక్కెపల్లి, మల్లేపల్లి,సిరిపురం,బెస్తపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఘనస్వాగతం పలికారు. అడుగడుగునా మహిళలు మంగళహారతులతో బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి ఐదేండ్ల కాలాన్ని వృధా చేసుకున్నామని మంథని ప్రజలు గ్రహించారని, ఏ గ్రామానికి వెళ్లినా సీఎం కేసీఆర్‌పాలనను స్వాగతిస్తూ బీఆర్ఎస్‌పార్టీకి అండగా నిలుస్తామని చెబుతున్నారని అన్నారు. 2014లో తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే నాలుగేండ్లు ఎంతో అభివృద్ధి చేశానని, 2018లో కాంగ్రెస్‌కు ఓటు వేసి ఐదేండ్ల అభివృద్ధిని దూరం చేసుకున్నామని అన్నారు. ఆనాడుఎమ్మెల్యేగా సింగరేణి ప్రబావిత గ్రామాల్లోని నిర్వాసితుల సమస్యలు పరిష్కరించామని, ఆర్అండ్ఆర్ ప్యాకేజీలు,ఎక్స్‌గ్రేషియలాంటివి ఇప్పించిన చరిత్ర తనదేనని అన్నారు. సింగరేణి సంస్థ కోసం భూములు ఇండ్లు త్యాగం చేసిన నిర్వాసితులను గత ప్రభుత్వాలు ఏనాడు పట్టించుకోలేదని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే న్యాయం జరిగిందన్నారు. అక్కెపల్లి గ్రామాన్ని ఇంకా సంస్థ స్వాధీనం చేసుకోలేదని, కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామన్నారు. నిర్వాసితుల పక్షాన నిలబడి సింగరేణి అధికారులతో పోరాటం చేశామని, అదే విధంగా అక్కెపల్లి నిర్వాసితుల కోసం అవసరమైతే పోరాటం చేస్తామని అన్నారు. సింగరేణి ఓసీపీల్లో ఈ ప్రాంతానికి చెందిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అదే విధంగా సిరిపురం బ్యారేజీనీ టూరీజంగా తీర్చిదిద్ది ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుతామన్నారు. అంతేకాకుండా ప్రాజెక్టులో చేపలు పెంచి ఈ ప్రాంతంలోని ముదిరాజ్‌లు, రైతులు, మత్స్యకారులు పట్టుకునే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. బ్యారేజీతో కొన్ని ఇబ్బందులు ఉన్నా వాటిని పరిష్కరించేలా చూస్తామన్నారు. ఒకవైపు టూరిజంలా రూపుదిద్దుకుంటే సందర్శకుల తాకిడి పెరుగుతుందని, తద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయని, అలాగే మత్స్య సంపద పెరిగితే ఆయా వర్గాలకు సైతం ఉపాధి లభిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మన తరాలు బ్యారేజీ ప్రతిఫలాలు అనుభవిస్తారని ఆయన చెప్పారు. గత తొమ్మిదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అములుచేస్తున్నారని, రాష్ట్రంలో మూడోసారి ప్రభుత్వం రాగానే మరిన్ని పథకాలు అమలు చేస్తామన్నారు. ఇప్పటికే 24గంటల కరెంటు, రైతు బీమా, రైతుబంధు,కళ్యాణలక్ష్మి, పింఛన్‌లు అందిస్తున్నామని, సీఎం కేసీఆర్ మూడోసారి కాగానే పింఛన్‌లు, రైతుబంధు పెంపు,రైతుబీమా తరహాలో కేసీఆర్ బీమా, సౌబాగ్యలక్ష్మిపేరిట ప్రతి గృహిణీకి ఇంటి అవసరాలకు రూ.3వేలు, రూ,400లకే గ్యాస్ సిలండర్ అందించనున్నట్లు ఆయనచెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమ ఫలాలు సాధ్యమవుతాయన్నారు. ఈనాడు సీఎం కేసీఆర్ పథకాలు అమలు చేస్తుంటే మేం చేస్తామంటూ ఆరు అబద్ధపు పథకాలతో మన ముందుకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ పథకాలతో పాటు తాను సొంతంగా కొన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని అన్నారు. పేదింటి ఆడబిడ్డలకు పెండ్లి, హైదరాబాద్‌లో చదువుకునే పేదవిద్యార్థులకు హస్టల్ వసతి కల్పించి పైసా ఖర్చు లేకుండా చదవిస్తానన్నారు. అలాగే గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు మంజూరీ చేయించి మూడు లక్షలతో పాటు తాను కొంత సాయం చేసి ఇంటినిర్మాణం చేయిస్తానని హమీ ఇచ్చారు. ఐదేండ్లు అవకాశం ఇస్తే ఏమీ చేయనోళ్లు మళ్లీ ఓట్ల కోసం మన వద్దనే వస్తున్నారని, వాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. తనను ఆదరించి ఆశీర్వదిస్తే ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని, ఐదేండ్లు మీ సేవకుడిలా పనిచేస్తానని హమీ ఇచ్చారు.

## రన్‌వేపై అదుపుతప్పి సముద్రంలోకి దూసుకెళ్లిన విమానం



తెలంగాణ వీణ, న్యూ డిల్లీ : Ñ అమెరికా నావికాదళానికి చెందిన ఓ భారీ విమానం రన్‌వేపై అదుపుతప్పి సముద్రంలోకి దూసుకెళ్లింది. ఈ ఘటన హవాయిలోని మెరైన్ కోర్ బేస్‌లో చోటు చేసుకుంది. సముద్రంలో బోటింగ్ చేస్తున్న వారు వెంటనే అప్రమత్తమై సహాయం చేయడంతో విమానంలోని సిబ్బంది ప్రాణాలతో బయటపడ్డారు.సోమవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో అమెరికా నౌకాదళానికి చెందిన పీ`8ఏ పొసెడాన్ విమానం రన్‌వేపై అదుపుతప్పి హవాయి సముద్రంలోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో సముద్రంలో బోటింగ్ చేస్తున్న వారు విమానాన్ని చూసి ఒక్కసారిగా షాక్ అయ్యారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. విమానంలోని సిబ్బందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. విజిబిలిటీ తక్కువగా ఉండటం కారణంగానే ఈ ఘటన చోటు చేసుకున్నట్లు స్థానిక మీడియా వెల్లడిరచింది.

## సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్‌కు

# కుల సంఘుల మద్దతు







తెలంగాణవీణ, సికింద్రాబాద్ : సికింద్రాబాద్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ కు వివిధ సంఘాలు, సంస్థలు, తటస్తులు నుంచి మద్దతు లభిస్తోంది. వివిధ వర్గాలకు చెందిన వారు పద్మారావు గౌడ్ ను కలిసి ఆయనకు ఎన్నికల్లో బేషరతుగా మద్దతు ప్రకటిస్తున్నారు.

**నాయి బ్రాహ్మణులకు ప్రోత్సాహం...**

తెలంగాణా నాయి బ్రాహ్మణా సంఘం ప్రథినిధుల సమావేశం మంగళవారం శ్రీనివాస్ నగర్ కాలనీ లోని సంఘం కార్యాలయంలో జరిగింది. సంఘం అధ్యక్షులు జె.రాంబాబు నాయి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఓంప్రకాష్ నాయి. కోశాధికారి శంకర్ నాయి. గౌరవాధ్యక్షుడు మనోహర్ నాయి, నేతలు హరినాద్. కే.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి హాజరైన డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ ను సంఘం నేతలు ఘనంగా సత్కరించారు. గత పదేళ్లుగా సికింద్రాబాద్ లో నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి పద్మారావు గౌడ్ కృషి చేశారని పేర్కొంటూ, ప్రస్తుత ఎన్నికల్లో పూర్తి మద్దతిస్తామని రాంబాబు నాయి ప్రకటించారు. ఈ మేరకు ఓ తీర్మానాన్ని పద్మారావు గౌడ్ కు అందించారు. నాయి బ్రాహ్మణులను ప్రోత్సహిస్తున్నామని, వారి సాధక బాధకల్లో భాగస్వామ్యమవుతున్నానని పద్మరావు పేర్కొన్నారు.

**విశ్వబ్రాహ్మణుల సంఘం మద్దతు**

తెలంగాణా విశ్వ బ్రాహ్మణ సంఘం, పార్సిగుట్ట విభాగం అధ్యక్షుడు ఎల్లగారి శ్రీహరి చారి నేతృత్వంలో ప్రతినిధులు రాఘవా చారి, పెంటాద్రి, భాస్కర్, రమణా చారి తదితరుల బృందం మంగళవారం పద్మారావు గౌడ్ ను సికింద్రాబాద్ లో కలిసి తమ మద్దతును ప్రకటించింది. ఈ మేరకు తమ సంఘం సమావేశంలో ఆమోదించిన తీర్మానాన్ని పద్మారావు గౌడ్ కు శ్రీహర చారి తదితరులు అందజేశారు. వారికీ పద్మారావు గౌడ్ కృతజ్ఞతలు తెలిపి వారి సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో ని ప్రభుత్వం బీ సీ కులాల సంక్షేమానికి ప్రాముఖతను కల్పిస్తోందని, తాను సైతం వ్యక్తిగతంగా తన వంతు సహకారాన్ని అందిస్తున్నానని పేర్కొన్నారు. హ్యాట్రిక్ సాధించడంలో అన్ని వర్గాలు కృషి చేయాలనీ పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి తీగుళ్ళ పద్మారావు గారికి తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం మద్దతు ప్రకటించింది.



సికింద్రాబాద్ నియోజకవర్గం అభ్యర్థి తీగుళ్ళ పద్మారావు గౌడ్, సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం గౌడ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటీచింది.

## శ్రీశైల దేవస్థానంలో

# కార్తీకమాసోత్సవాలు

తెలంగాణ వీణ,శ్రీశైలం అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి శ్రీశైల దేవస్థానంలో కార్తీకమాసంలో మొదటి సోమవారమైన భక్తులు వేకువజాము నుండే అధిక సంఖ్యలో ఆలయాన్ని సందర్శిస్తున్నారు.

అలాగే వేకువజాము నుంచే భక్తులు పాతాళ గంగలో పుణ్యస్నానాలాచరించుకుని శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనార్థమై ఆలయానికి చేరుకుంటున్నారు.

**దర్శన వేళలు**

వేకువజామున గం.3.00లకు ఆలయద్వారాలు తెరచి, ప్రాతఃకాల పూజల అనంతరం వేకువజామున గం. 4,30ల నుంచి సాయంకాలం గం. 4.00ల వరకు దర్శనాలు కల్పించబడుతున్నాయి. అదేవిధంగా తిరిగి సాయంత్రం గం. 5.30ల నుంచి రాత్రి గం. 11.00ల వరకు దర్శనాలు కొనసాగుతాయి. . రెండు విడతలుగా ఆర్జిత చండీ హోమము మరియు రుద్రహోమం జరిపించబడుతాయి. భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు వీలుగా కార్తీకమాసంలో శ్రీస్వామివారి గర్భాలయ ఆర్జిత అభిషేకాలు, సామూహిక ఆర్జిత అభిషేకాలు నిలుపుదల చేయబడ్డాయి. భక్తుల సౌకర్యార్థం శ్రీస్వామివార్ల అలంకార దర్శనానికి మాత్రమే అవకాశం కల్పించబడిరది. అదేవిధంగా కార్తీకమాసములో మొత్తం 13 రోజులు రోజులు భక్తులరద్దీ అధికంగా ఉండే రోజులు శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం కూడా నిలుపుదల చేసి శ్రీస్వామివార్ల అలంకార దర్శనం మాత్రమే కల్పించబడిరది.

**సిబ్బందికి ప్రత్యేక విధులు**

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం శాఖాధిపతులకు, పర్యవేక్షకులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి. దాదాపుగా కార్యాలయం సిబ్బంది అంతా కూడా ప్రత్యేక విధులను నిర్వర్తిస్తున్నారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరెడ్డి, ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు తన్నీరు ధర్మారెడ్డి ఎప్పటికప్పుడు దర్శనం క్యూలైన్లను, ఆర్జితసేవ క్యూలైన్లను ఆలయ ప్రాంగణాన్ని పరిశీలిస్తూ పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

**క్యూలైన్లలో అల్పాహారం**

కార్తీకమాసమంతా క్యూకాంప్లెక్స్లో వేచివుండే భక్తులకు నిరంతరం అల్పాహారం, బిస్కెట్లు మరియు మంచినీరు అందజేయబడుతున్నాయి. అదేవిధంగా ఈ ఉదయం వేళలలో వేడిపాలు కూడా అందజేయబడ్డాయి.

**కార్తీకదీపోత్సవం**

భక్తులు కార్తికదీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తర శివవీధి మాడవీధి మరియు గంగాధరమండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది..

**అన్నప్రసాద వితరణ**

భక్తులకు అన్నదాన భవనములో ఉదయం 10.30 నుండి అన్నప్రసాదాల వితరణ చేయబడుతున్నాయి. అలాగే సాయంత్రం గం. 6.30ల నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయబడుతుంది.

**లడ్డు ప్రసాదాలు**

కార్తీకమాసంలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సంఖ్యలో లడ్డు ప్రసాదాలు సిద్ధం చేయబడ్డాయి. మొత్తం 10 కౌంటర్ల ద్వారా ఈ లడ్డు ప్రసాదాలు విక్రయించబడుతున్నాయి

లక్షదీపోత్సవం` పుష్కరిణి హారతి

కార్తిక మొదటి సోమవారం సందర్భంగా పుష్కరిణి వద్ద దేవస్థానం లక్షదీపోత్సం మరియు పుష్కరిణిహారతిని నిర్వహిస్తోంది. లోకకల్యాణం కోసం ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

**లక్షదీపోత్సవం**

ఈ దీపోత్సవ కార్యక్రమంలో పుష్కరిణి ప్రాంగణమంతా కూడా దీపాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

**పుష్కరిణి హారతి దశవిధ హారతులు**

ఈ రోజు సాయంత్రం 6.30ల నుండి ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లకు మరియు పుష్కరిణికి దశవిధ హారతులు శాస్త్రోక్తంగా ఇవ్వబడుతాయి.

కాగా ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పుష్కరిణి వద్దకు వేంచేబు చేయించి విశేషంగా పూజాదికాలు జరిపించబడుతాయి. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లకు, పుష్కరిణికి దశవిధ హారతులను ఇవ్వడం జరుగుతుంది.అనంతరం ఓంకారహారతి, నాగహారతి, త్రిశూల హారతి, నందిహారతి, సింహహారతి, సూర్య హారతి, చంద్రహారతి, కుంభహారతి, నక్షత్ర హారతి, కర్పూరహారతి సమర్పించబడుతాయి.

**ఓంకారహారతి**

దశహారతులు దర్శనఫలం

పరబ్రహ్మ స్వరూపమైన బీజాక్షరమే ఓంకారం. ఈ ఓంకారహారతిని దర్శించడం వలన కష్టాలన్నీ నివారించబడతాయి. సకల శుభాలు కలుగుతాయి.

**నాగహారతి**

ఈ నాగహారతిని దర్శించడం వలన సర్పదోషాలు తొలగిపోతాయి. సంతానం కలుగుతుంది.

**త్రిశూలహారతి**

ఈ త్రిశూలహారతిని దర్శించడం వలన అపమృత్యువు అంటే అకాలమరణం తొలగిపోతుంది. గ్రహదోషాలు నివారించబడుతాయి

**నందిహారతి**

ఈ నందిహారతిని దర్శించడం వలన భయం, దుఃఖము ఉండవు, ఆనందం, ఉత్సాహం లభిస్తాయి.

**సింహహారతి**

ఈ సింహహారతిని దర్శించడం వలన శత్రు బాధలు తొలగుతాయి. మనో ధైర్యం కలుగుతుంది.

**సూర్య హారతి**

ఈ సూర్య హారతిని దర్శించడం వలన ఆరోగ్యం చేకూరుతుంది. దీర్ఘాయుష్షు లభిస్తుంది.

**చంద్రహారతి**

ఈ చంద్రహారతి దర్శించడం వలన మనశ్శుద్ధి కలిగి, ఈర్ష్య, అసూయ ద్వేషాలు తొలగిపోతాయి . మానసిక ప్రశాంతత లభిస్తుంది.

**కుంభహారతి**

ఈ కుంభహారతిని దర్శించడం వలన కోరుకున్న కోరికలు నెరవేరుతాయి. సంపదలు కలుగుతాయి.

**నక్షత్రహారతి**

ఈ నక్షత్రహారతిని దర్శించడం వలన జాతక దోషాలు తొలగిపోతాయి. చేపట్టిన పనులలో విజయం అభిస్తుంది.

**కర్పూరహారతి**

ఈ కర్పూరహారతిని దర్శించడం వలన పాపాలన్నీ తొలగిపోతాయి. యజ్ఞఫలంతో పాటు అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయి.

### దర్శనం ఏర్పాట్లు

కార్తీకమాసంలో ప్రభుత్వసెలవుదినాలు, కార్తీక సోమవారాలు మరియు కార్తీకపౌర్ణమి రోజులలో భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రానికి చేరుకోవడం జరుగుతోంది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది.

## వివేక ఇంట్లో ఈడీ దాడులు

అదిలాబాద్,తెలంగాణ వీణ, చెన్నూరులో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి ఇంట్లో ఈడీ అధికారులు మంగళవారం సోదాలు నిర్వహించారు. వేకువజాము నుంచి హైదరాబాద్ లోని సోమాజిగూడ, మంచిర్యాలలోని ఆయన నివాసాలతో పాటు బేగంపేట్ లోని వివేక్ కార్యాలయంలోనూ తనిఖీలు చేశారు. వివేక్ సంస్థల్లోకి రూ.8 కోట్లు చేరాయనే అంశంపై ఐటీ అధికారులు ఆరా తీసినట్లు తెలుస్తోంది. సోదాల సంగతి తెలుసుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో చెన్నూరులోని వివేక్ ఇంటి వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొనగా, పోలీసులు వారిని అదుపు చేస్తున్నారు. చెన్నూరు, బెల్లంపల్లిలో తనిఖీలు చేపట్టగా, మొత్తంగా 9 ప్రాంతాల్లో సోదాలు జరుగుతున్నాయి. ఇటీవల వివేక్ కు సంబంధించిన విశాఖ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఖాతా నుంచి విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఖాతాల్లోకి బదిలీ అయిన రూ.8 కోట్లు సైఫాబాద్ పోలీసులు ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే.ఇటీవల చెన్నూరు బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్, వివేక్ పై ఎన్నికల సంఘం, ఈడీకి ఫిర్యాదు చేశారు. డబ్బు సంచులతో చెన్నూరుకు వస్తున్నారని.. నేతలను కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. తనను ఓడిరచేందుకు డబ్బులను తరలిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతకు ముందు బీజేపీలో ఉన్న మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి.. నామినేషన్ల పర్వానికి ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీజేపీ తెలంగాణ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా వివేక్ కొనసాగారు. అనంతరం బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ నేతలతో చర్చల అనంతరం నవంబర్ 1న రాహుల్ గాంధీ సమక్షంలో వివేక్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అనంతరం కాంగ్రెస్ వెంటనే చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించింది.







# కొత్తదనంతో కూడిన మాస్ సినిమా ఆదికేశవ

**: కథానాయకుడు పంజా వైష్ణవ్ తేజ్**



మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, యువ సంచలనం శ్రీలీల జంటగా నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఆదికేశవ'. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ సినిమాతో శ్రీకాంత్ ఎన్ రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. జోజు జార్జ్, అపర్ణా దాస్ ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రం నవంబర్ 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు విలేఖర్లతో ముచ్చటించిన కథానాయకుడు పంజా వైష్ణవ్ తేజ్ చిత్ర విశేషాలను పంచుకున్నారు. ఆదికేశవ ప్రయాణం ఎలా మొదలైంది? రంగ రంగ వైభవంగా చిత్రీకరణ చివరి దశలో ఉన్నప్పుడు నిర్మాత నాగవంశీ గారు ఈ కథ వినమని చెప్పారు. కథ వినగానే నాకు ఎంతగానో నచ్చింది. ఆ తర్వాత కథ ఇంకా ఎన్నో మెరుగులు దిద్దుకుని అద్భుతంగా వచ్చింది. మాస్ హీరోగా పేరు తెచ్చుకోవడం కోసం ఈ సినిమా చేశారా?

అలాంటి ఉద్దేశం లేదు. కథ నచ్చి చేశాను. నాకు తెలిసినదల్లా కష్టపడి నిజాయితీగా పని చేయడమే.. ఫలితం గురించి ఆలోచించి ఏదీ చేయను. నా మొదటి సినిమా ఉప్పెన కూడా అలాగే చేశాను. నాకు ముందు కథ నచ్చాలి. ఎవరైనా అడిగినా కూడా నేను హీరోని కాదు, నటుడిని అనే చెబుతాను. పవన్ కళ్యాణ్ కూడా నాతో, నటుడు అనిపించుకుంటేనే విభిన్న పాత్రలు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. కథలో మీకు నచ్చిన అంశం ఏంటి? ఇది పూర్తిస్థాయి మాస్ సినిమా అయినప్పటికీ కథలో కొత్తదనం ఉంటుంది. కథ విన్నప్పుడే ఇలాంటి పాయింట్ ఎవరూ టచ్ చేయలేదు అనిపించింది. ఇందులో కామెడీ, సాంగ్స్, విజువల్స్, ఫైట్స్ అన్నీ బాగుంటాయి. ప్రేక్షకులు సినిమా చూసి థియేటర్ల నుంచి ఆనందంగా బయటకు వస్తారు.యాక్షన్ సన్నివేశాలు ఎలా ఉండబోతున్నాయి? యాక్షన్ సన్నివేశాలు కథలో భాగంగానే ఉంటాయి. వాటిని సాధ్యమైనంత మేర సహజంగానే చిత్రీకరించాం. ఫైట్స్ ఎక్కడా ఓవర్ ది బోర్డ్ ఉండవు. కొడితే పది మంది గాలిలో ఎగరడం అలాంటివి ఉండవు. నా వయసుకి తగ్గట్టుగానే ఫైట్లు ఉంటాయి.

**శ్రీలీల గారితో డ్యాన్స్ చేయడం ఎలా అనిపించింది?**

నేనసలు డ్యాన్సర్ ని కాదు(నవ్వుతూ). కానీ నేను మాస్టర్ కి ఒకటే చెప్పాను. మీరు ఓకే అనేవరకు నేను ఎంతైనా కష్టపడి చేస్తాను అన్నాను. 100 శాతం కష్టపడి పని చేయడానికి నేనెప్పుడూ సిద్ధంగా ఉంటాను. మొదటి రెండు టేకులకే ఎలా చేయాలి, ఎంత ఎనర్జీ పెట్టాలో అర్థమైపోయింది. మాస్టర్, శ్రీలీల మద్దతుతో పూర్తి న్యాయం చేయగలిగాను.

ఆదికేశవలో దైవత్వం ఉంటుందా?

ఓ పది శాతం అలా శివుడి గురించి ఉంటుంది. అది కథలో భాగమై ఉంటుంది.

**దర్శకుడు శ్రీకాంత్ గురించి?**

కథ చెప్పినప్పుడు నాకు ఎంత బాగుంది అనిపించిందో.. దానిని అంతే అద్భుతంగా ఆయన తెరకెక్కించారు.

జోజు జార్జ్ గారితో కలిసి పని చేయడం ఎలా ఉంది?

జోజు జార్జ్ గారు చలా స్వీట్ పర్సన్. ఆయనతో సెట్స్ లో ఉన్నప్పుడు విజయ్ సేతుపతి గారిని చూసినట్లే అనిపించేది. ఆయన భోజన ప్రియుడు. ఫలానా చోట ఫుడ్ బాగుంటుంది అంట కదా అని అడిగేవారు. అంత పెద్ద యాక్టర్, నేషనల్ అవార్డ్ విన్నర్ అయినప్పటికే డౌన్ టు ఎర్త్ ఉంటారు.

**శ్రీలీలతో మీ సన్నివేశాలు ఎలా ఉండబోతున్నాయి?**

నాకు, శ్రీలీల మధ్య వచ్చే సన్నివేశాలు క్యూట్ గా ఉంటాయి. సంభాషణలు సహజంగా సరదాగా ఉంటాయి. షూటింగ్ టైంలో ఆ సన్నివేశాలు చిత్రీకరించేటప్పుడు ఎంతో ఎంజాయ్ చేస్తూ చేశాం. పాత్రలోని అమాయకత్వం, తింగరితనంతో దర్శకుడు శ్రీకాంత్ హాస్యం రాబట్టారు. మీరు స్క్రీన్ మీద చూసేటప్పుడు చాలా ముద్దుగా అనిపిస్తాయి సన్నివేశాలు.

**సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ గురించి?**

జి.వి. ప్రకాష్ గారితో పని చేయడం చాలా ఆనందంగా ఉంది. ఆయన మెలోడీ అయినా, మాస్ బీట్ అయినా ఏదైనా ఇవ్వగలరు. నేపథ్య సంగీతం కూడా అద్భుతంగా ఇస్తారు. ఆయన చాలా స్వీట్ పర్సన్. ఎప్పుడూ పని గురించే మాట్లాడుతూ ఉంటారు.

# నవంబర్ 24న 'హాయ్ నాన్న' ట్రైలర్ విడుదల



నేచురల్ స్టార్ నాని హోల్సమ్ ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హాయ్ నాన్న'. వైర ఎంటర్‌టైన్‌మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్ గా రూపొందిన ఈ చిత్రం ద్వారా శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. పాన్`ఇండియా స్థాయిలో తెరకెక్కిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, బేబీ కియారా ఖన్నా కీలక పాత్రలో కనిపించనుంది.

మేకర్స్ ఈరోజు ఈ సినిమా ట్రైలర్‌కి సంబంధించిన అప్‌డేట్‌ని అందించారు. నవంబర్ 24న లాంచ్ చేయనున్నారు. ట్రైలర్ పోస్టర్ లో లీడ్ పెయిర్ ` నాని, మృణాల్ ఠాకూర్ అద్భుతమైన కెమిస్ట్రీతో ఆకట్టుకున్నారు. టీజర్, పాటలు ప్రామిస్ చేసినట్లుగా హాయ్ నాన్న ఎమోషన్స్ తో కూడిన రోలర్‌కోస్టర్ రైడ్‌గా ఉండబోతోంది.మోహన్ చెరుకూరి (అపట), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల భారీ ఎత్తున నిర్మించిన ఈ చిత్రానికి హేషమ్ అబ్దుల్ వహాబ్ బ్లాక్ బస్టర్ ఆల్బమ్ అందించారు. ఇప్పటికే విడుదలైన పాటలు చార్ట్ బస్టర్ హిట్స్ గా అలరిస్తున్నాయి.

చిత్రానికి సాను జాన్ వర్గీస్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎడిటర్‌గా ప్రవీణ్ ఆంథోని, ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లాగా పని చేస్తున్నారు. సతీష్ ఈవీవీ ఎగ్జిక్యూటివ్ నిర్మాత.'హాయ్ నాన్నా' డిసెంబర్ 7న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్ గా విడుదల కానుంది.



# గ్రాండ్ గా సౌండ్ పార్టీ ప్రీ రిలీజ్ ఈవెంట్

చిన్నపిల్లల దగ్గర నుంచి పెద్దవాళ్ల వరకు ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేసేలా సౌండ్ పార్టీ ఉంటుంది

ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం`1గా రూపొందిన చిత్రం సౌండ్ పార్టీ. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. జయ శంకర్ సమర్పణలో సంజయ్ శేరి దర్శకత్వం వహించారు. రవి పొలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్ అంచనాలు పెంచిన ఈ చిత్రం సోమవారం సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకొని ఆ/ం సర్టిఫికేట్ అందుకుంది. వరల్డ్ వైడ్ గా ఈనెల 24న గ్రాండ్ గా థియేటర్లలో విడుదలవుతోంది. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం హైదరాబాదులోని ప్రసాద్ ల్యాబ్స్ లో ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను గ్రాండ్ గా నిర్వహించారు.

ముఖ్యఅతిథిగా హాజరైన బ్లాక్ బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి.. సౌండ్ పార్టీ సినిమాకు సంబంధించి బిట్ కాయిన్ ను ఆవిష్కరించారు. అనంతరం అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. ''బిగ్ బాస్ నుంచి వచ్చినప్పటి నుంచి సన్నీ బాగా కష్టపడుతున్నాడు. మంచి మంచి సినిమాలు చేస్తున్నాడు. ఈ సినిమా సక్సెస్ సాధించి కెరీర్ లో మరింత ముందుకెళ్లాలని కోరుకుంటున్నా. ట్రైలర్ చాలా బాగుంది. ప్రతి పంచ్ కి నవ్వాను. ఈ మధ్యకాలంలో ఇంత హిలేరియస్ గా చూసిన ట్రైలర్ ఇదే. సన్నీ, శివన్నారాయణ మధ్య వచ్చే సీన్స్ బాగా పండుతాయని అర్థమవుతుంది. సినిమా సక్సెస్ సాధించి నిర్మాతలు మరింత సౌండ్ పార్టీగా మారాలని టీమ్ అందరికీ ఆల్ ద బెస్ట్'' అని చెప్పారు.

దర్శకులు వి.యన్. ఆదిత్య, హీరో చైతన్య రావు సినిమా సక్సెస్ సాధించాలని విష్ చేశారు.

నిర్మాతల మండలి అధ్యక్షులు కేఎల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ..''ఈ ఈవెంట్ లో చాలా పాజిటివ్ అట్మాస్ఫియర్ కనిపిస్తుంది. సన్నీ వెరీ టాలెంటెడ్ హీరో. ఈ సినిమా విజయం సాధించి తనకు మరింత మంచి పేరు రావాలని కోరుకుంటున్నా'' అని అన్నారు.

నాచురల్ స్టార్ నాని, కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్, హైపర్ ఆది వీడియో బైట్స్ ద్వారా చిత్ర యూనిట్ కు అభినందనలు తెలియజేశారు.జయమ్మ పంచాయితీ చిత్ర దర్శకుడు విజయ్ కుమార్ మాట్లాడుతూ..''డైరెక్టర్ కి మంచి ప్రొడ్యూసర్ దొరికితే అతనికంటే అదృష్టవంతులు మరొకరు ఉండరు. అలాగే సంజయ్ కి రవి పోలిశెట్టి లాంటి మంచి నిర్మాత దొరికారు'' అని చెప్పారు.

సన్నీ మాట్లాడుతూ..''మమ్మల్ని సపోర్ట్ చేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి మా సౌండ్ పార్టీ టీం తరఫున ధన్యవాదాలు. నేను యాక్టర్ కావాలని కలగనే మా అమ్మ కళావతి కి పుట్టినరోజు శుభాకాంక్షలు. మంచి స్టార్ కాస్ట్ తో ఈ చిత్రాన్ని రూపొందించాం. హీరోయిన్ హ్రితిక చాలా సపోర్ట్ చేసింది. ఈ సినిమా రూపంలో నాకు ఒక బ్యూటిఫుల్ డాడీని శివన్నారాయణ గారి రూపంలో ఇచ్చారు. సినిమా చూసిన ప్రతి ఒక్కరికి ఇలాంటి డాడీ ఉంటే బాగుండు అనిపిస్తుంది. కుబేర్ కుమార్, డాలర్ కుమార్ గా మేము అలరిస్తాం. మోహిత్ అద్భుతమైన మ్యూజిక్ అందించాడు. నాకు మంచి టీం కుదిరింది. సంజయ్ మోస్ట్ టాలెంటెడ్ డైరెక్టర్. భవిష్యత్తులో తన పేరు ఒక బ్రాండ్ గా నిలుస్తుంది. నిర్మాతలో రవి గారు మహేంద్ర గారు అందించిన సపోర్టు మర్చిపోలేనిది. ప్రేక్షకులకు మమ్మల్ని ఆదరించి మరింత ముందుకు తీసుకెళ్తారని కోరుకుంటున్నా'' అని అన్నారు.

శివన్నారాయణ మాట్లాడుతూ..''సంజయ్ నన్ను పదేళ్ల క్రితమే దృష్టిలో పెట్టుకొని ఈ పాత్ర రాశారు. ఇలాంటి ఫుల్ లెంగ్త్ క్యారెక్టర్ ఇచ్చిన సంజయ్ కి, నిర్మాతలకి ధన్యవాదాలు. ఈ సినిమాకు వాయిస్ ఓవర్ ఇచ్చిన వెన్నెల కిషోర్ కి స్పెషల్ థాంక్స్. ఇందులో ఎలాంటి వల్గారిటీ, అశ్లీలత సీన్స్ ఉండవు.. అమృతం సీరియల్ లో నన్ను చూసిన మీరు ఎలా అయితే ఆదరించారో.. ఈ సినిమాని కూడా అందరూ ఇష్టపడతారు. ప్రతి ఒక్కరికి సినిమా ఖచ్చితంగా నచ్చుతుందని నమ్మకం ఉంది'' అని చెప్పారు.హ్రితిక శ్రీనివాస్ మాట్లాడుతూ..'' ప్రాజెక్టులో నాకు అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి థాంక్స్'' అని చెప్పారు.

సంజయ్ శేరి మాట్లాడుతూ..''ఈ సినిమాకు రియల్ సౌండ్ పార్టీలు నిర్మాతలే. రెండు గంటలపాటు కంటిన్యూగా నవ్విస్తుంది సినిమా. సన్నీ చాలా ఎనర్జిటిక్ హీరో. తను నా లక్కీ చార్మ్. హీరోయిన్ హ్రితిక క్యూట్ లుక్స్ తో అందరినీ ఎంటర్టెన్ చేస్తుంది. నాకు సపోర్ట్ చేసిన నటీనటులకు, టెక్నీషియన్స్ అందరికీ పేరుపేరునా థాంక్స్. శివ కార్తికేయన్ గారితో నాకు సినిమా చేయాలని ఉంది. అని నాకు అవకాశం ఇస్తే స్టోరీ వినిపిస్తా'' అని అన్నారు.

నిర్మాత రవి పొలిశెట్టి మాట్లాడుతూ..''2007లో నేను అమెరికాకు వెళ్లాను. టెక్నాలజీ, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నా.. సినిమాలపై ప్యాషన్ ఉండేది. ప్రేక్షకులకు ఎలాంటి సినిమాలు అయితే నచ్చుతాయో అనేదానిపై చాలా ఆలోచించేవాడిని. యంగ్ టాలెంట్ ను ఎంకరేజ్ చేయాలనుకుని యుఎస్ లోనే మ్యూజిక్ ఆల్బమ్స్, వెబ్ ఫిలిమ్స్, షార్ట్ ఫిలిమ్స్ స్టార్ట్ చేశాను. టాలెంట్ ను గుర్తించడానికి ఫిల్మీ లింక్డ్ ఇన్ లా నేనొక యాప్ ను తయారు చేశాను. ఫిలిం మేకింగ్ ప్రాసెస్ ను హైదరాబాద్ వచ్చాక తెలుసుకున్నాను. జయశంకర్ గారు ఈ సినిమా విషయంలో మాకు బాగా సపోర్ట్ చేశారు. మూవీలో ఐదు, పది నిమిషాలు కామెడీ సీన్ ఉంటేనే ఆ సినిమాను చాలా సూపర్ హిట్ చేస్తున్నారు. అలాంటిది ఇందులో అవుట్ అండ్ అవుట్ కామెడీ ఉంటుంది. సంజయ్ రైటింగ్ స్టైల్ చూస్తే త్రివిక్రమ్ లా కనిపించాడు. మంచి టీం తో రూపొందించిన ఈ సినిమా చూస్తున్నంతసేపు ప్రేక్షకులు నవ్వుతూనే ఉంటారు. ఈరోజు సెన్సార్ కూడా పూర్తి చేసుకుని ఆ/ం సర్టిఫికేట్ అందుకున్నాం. ఈ సినిమాను సెన్సార్ చేసిన అధికారులు కూడా సినిమా చూస్తున్నంత సేపు నవ్వుకుంటూ ఎంజాయ్ చేశామని చెప్పారు. ఇటీవల కాలంలో ఇలాంటి హిలేరియస్ సబ్జెక్టు రాలేదని వారు చెప్పడం ఆనందంగా ఉంది. ఈనెల 24న గ్రాండ్ గా రిలీజ్ అవుతున్న ఈ చిత్రం చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేసేలా సినిమా ఉంటుంది'' అని చెప్పారు.

నిర్మాత మహేంద్ర మాట్లాడుతూ..''సినిమా అవుట్ పుట్ చాలా బాగా వచ్చింది. సన్నీ, శివన్నారాయణ మధ్య వచ్చే కాంబినేషన్ సీన్స్ చాలా అందంగా ఉంటాయి.

ఇంత మంచి ప్రాజెక్టులో నాకు పార్ట్ నర్ షిప్ ఇచ్చిన రవికు థాంక్స్'' అని చెప్పారు.

మ్యూజిక్ డైరెక్టర్ మోహిత్ రెహమానిక్ మాట్లాడుతూ..''ఈ ప్రాజెక్టు కోసం సన్నీ నన్ను చాలా బాగా నమ్మారు. సంజయ్ వండర్ ఫుల్ స్క్రిప్ట్ రాశారు. నిర్మాతలు రవి పోలి శెట్టి, మహేంద్ర చాలా బాగా సపోర్ట్ చేశారు. మా సాంగ్స్ ను ఎంకరేజ్ చేస్తున్న ఆదిత్య మ్యూజిక్ కు స్పెషల్ థాంక్స్'' అని చెప్పారు.లిరిసిస్ట్ పూర్ణాచారి మాట్లాడుతూ..''నాకు ఈ అవకాశం ఇచ్చిన క్రియేటివ్ హెడ్ జయశంకర్ గారికి ధన్యవాదాలు. సందర్భానుసారంగా సాహిత్యం రాసే అవకాశం దక్కింది. ఎన్నో పాటలు రాస్తుంటం..కానీ కొన్ని పాటలు మాత్రమే ఎక్కువ కాలం గుర్తుంటాయి. ఇందులో అన్ని పాటలు అలా కుదరడం హ్యాపీగా ఉంది'' అని చెప్పారు.

బిగ్ బాస్ ఫేమ్ కాజల్, అమీదా, లోబో, టేస్టీ తేజ, శుభ శ్రీ కార్యక్రమానికి హాజరై సినిమా విజయం సాధించాలని కోరారు. ఈ చిత్రంలో నటించిన అశోక్, త్రినాథ్, జెమినీ సురేష్,శ్రీనివాస్, శశాంక్, మాణిక్, ఎడిటర్ అవినాష్, సినిమాటోగ్రాఫర్ శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ భువన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏ వ్యక్తుల్ని ఉద్దేశించి కాదు.. ఓ వ్యవస్థని ఖండిస్తూ తీసిన సినిమా 'ఏస్ ప్రొడ్యూసర్' అల్లు అరవింద్

రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ లీడ్ రోల్స్‌లో 'అర్జున ఫల్గుణ' ఫేమ్ తేజ మార్ని తెరకెక్కించిన చిత్రం 'కోట బొమ్మాళి పీఎస్'. శ్రీకాంత్, వరలక్ష్మీ శరత్ కుమార్ కీలకపాత్రలలో నటించిన ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్ 2 బ్యానర్‌పై బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మించారు. ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని నవంబర్ 24న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కాబోతోంది. చిత్ర ప్రమోషన్స్‌ను యూనిట్ వినూత్నంగా నిర్వహిస్తోంది. సోమవారం ఈ చిత్ర ప్రీ రిలీజ్ వేడుకను 'కోట బొమ్మాళి పీఎస్ ప్రచార సభ' పేరుతో హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు. ఇందులో స్టేజ్‌పైకి వచ్చిన వారంతా ఓటు వేసే థీమ్‌తో పాటు, ఎప్పుడూ మీడియా వారే సినిమా వాళ్లని ప్రశ్నలు అడిగే ట్రెండ్‌కు బ్రేక్ వేస్తూ.. మీడియా వారిని స్టేజ్‌పై కూర్చోబెట్టి సినిమా వారు ప్రశ్నలు అడిగారు. ఈ కార్యక్రమం అందరినీ అలరించింది. అనంతరం చిత్ర బృందం సినిమా విశేషాలను తెలిపితే.., హాజరైన అతిథులు యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ మాట్లాడుతూ.. ''ఈ సినిమా తీయడానికి ముఖ్య ఉద్దేశం ఏమిటంటే.. ఎవరూ చెప్పని ఒక చిన్న కథ చెబుదామనే.. అంటే పోలీసులు క్రిమినల్స్‌ని, క్రిమినల్స్ వాళ్లకి లొంగేవారిని లొంగదీసుకోవడం వంటిది జరుగుతుంటుంది. ఈ కథలో ప్రత్యేకం ఏమిటంటే.. సింపుల్.. 'పోలీస్ చేజెస్ పోలీస్'. పోలీసులని పోలీసులు పట్టుకోవాలనే ఒక విచిత్రమైన కథ. ఈ సినిమాలో ఎవరూ హీరోలు లేరు. కథే హీరోగా వెళుతుంటుంది. తప్పకుండా ఈ వెరైటీని ఆదరిస్తారని ఆశిస్తున్నాను. చాలా బిజీగా ఉండి కూడా ఈ వేడుకకు వచ్చిన బోయపాటిగారికి ధన్యవాదాలు. శ్రీకాంత్ నాకు ఆత్మీయుడు. మా బ్యానర్‌లో 'పెళ్లిసందడి'తో మొదలయ్యాడు. అప్పటి నుంచి ఎక్కడ అవకాశం ఉన్నా మా సినిమాల్లో నటిస్తుంటాడు. ఇవాళ నాకు చాలా సంతోషంగా ఉంది. హీరో రాహుల్ వాళ్ల నాన్న మా బ్యానర్‌లో ఫైట్ మాస్టర్‌గా చేశాడు. వాళ్లబ్బాయి హీరోగా చేస్తున్నాడు. పోలీసుల్ని రాజకీయ నాయకులు ఎలా వాడుకుంటారు? అనేది చెప్పడం కోసం కోటబొమ్మాళి అనేది తీసుకున్నాం. ఇది ఏ రాజకీయ నాయకుడిని, పోలీస్ ఆఫీసర్‌ని ఉద్దేశించి మేము తీయలేదు. ఆల్ ఇండియాలో ఉన్న ఓ వ్యవస్థని ఖండిస్తూ తీసిన సినిమా ఇది. పోలీసులను న్యాయం చేయనీయరు అనేది చెప్పడం జరిగింది తప్పితే.. ఎవరినీ ఉద్దేశించింది మాత్రం కాదు. ఈ మెసేజ్‌ని ఈ ఎలక్షన్ల టైమ్‌లో తీసుకెళ్లే సందర్భం మాకు కుదిరింది. కథ ఎన్నుకునే సమయంలోనూ, అలాగే ఎడిటింగ్ రూమ్‌లో మాత్రమే నేను.. మిగతా అంతా బన్నీవాసు, విద్య, భాను, రియాజ్‌లే చూసుకున్నారు. హీరోలని, హీరోయిన్లని ఇంట్రడ్యూస్ చేయడం ఎప్పుడూ జరుగుతూనే ఉంది. వారితో పాటు నిర్మాతలని కూడా తయారు చేసి పంపుతున్నాను. 'బేబి' నిర్మాతలు మా సంస్థ నుంచి వచ్చిన వారే. ఇంకా ఎంతో మంది నూతన నిర్మాతలు మా సంస్థ నుంచి రావాలని కోరుకుంటున్నాను. సినిమాకు పనిచేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ.. ఆల్ ద బెస్ట్'' అని అన్నారు.



ముఖ్య అతిథిగా హాజరైన బోయపాటి శ్రీను మాట్లాడుతూ.. ''మీడియా మిత్రులకు, ఈ వేడుకకు హాజరైన పెద్దలకు, వీక్షిస్తున్న ప్రేక్షకులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. కోట బొమ్మాళి సినిమా గురించి చెప్పాలంటే.. 'లింగిడి లింగిడి' సాంగ్ ప్రతి ఒక్కరికీ చేరింది అనేది నిజం. ఈ సాంగ్ ప్రతి ఒక్కరి మైండ్‌లోకి, హార్ట్‌లోకి వెళ్లి కూర్చుంది. కాబట్టి ఈ పాట సినిమాకు అద్భుతమైన ప్లస్. ఒక డైలాగ్, విజువల్స్, పంచ్, టీజర్, ట్రైలర్ సినిమాని ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడం ప్రముఖ పాత్ర వహిస్తాయి. ఇక్కడ ట్రైలర్‌తో పని లేకుండా ఈ సాంగ్ సినిమాకు క్రేజ్ తీసుకొచ్చింది. అందుకు కారణమైన ప్రతి ఒక్కరికీ కంగ్రాట్స్ చెబుతున్నాను. ఇది ఒక మంచి మూమెంట్. సినిమా మంచి హిట్ అవుతోంది. నేను ట్రైలర్ చూశాను.. ఇప్పుడున్న పరిస్థితులకి చెప్పాలి అనుకున్న విషయాన్ని క్లియర్ గా చెప్పాడు. అలాంటి వాటిని ఏ ప్రేక్షకుడైనా ఆదరిస్తాడు. ఈ సినిమా ఇప్పటికే సక్సెస్ కొట్టినట్లే. తెలుగమ్మాయి, జీవిత రాజశేఖర్ గార్ల కూతురు శివాని చాలా సాఫ్ట్‌గా ఉంటుంది కానీ.. మంచి నటి. ఆమెకు గర్వంగా చెప్పుకునే పాత్ర ఇంకా పడలేదు. అది ఈ సినిమాతో నెరవేరుతుందని అనుకుంటున్నాను. హీరో రాహుల్ స్టేజ్ మీద మాట్లాడుతుంటే వాళ్ల నాన్నగారు విజయ్ మాస్టర్‌గారు వచ్చారు. మా గురువుగారు ముత్యాల సుబ్బయ్య గారు సినిమాలో విజయ్ గారు ఫైట్ చేస్తూ ఉంటే.. ఆయన్ని చూస్తూ మేము ఎదిగాము. ఈ రోజు ఇక్కడ ఉన్నాం. ఆయన ఇక్కడికి వచ్చి ఈ ఎమోషన్‌ని తట్టుకోలేక లైట్లు పడుతున్నాయ్.. కళ్ళల్లో నీళ్లు వస్తున్నాయ్ ఏమి అనుకోవద్దు అన్నాడు. ఎమోషన్‌లో వచ్చినవి అవి. నీ తండ్రి ఎమోషన్‌ని రాహుల్.. నువ్వు నిలబెట్టాలి. ఆ రోజే నువ్వు సక్సెస్ అయ్యినట్లు. 'కోటబొమ్మాళి' ప్రచార సభ అని మొదలెట్టిన ఈ ఎలక్షన్‌లో.. రేపు ఖచ్చితంగా విజయం సాధిస్తారని ఆశిస్తూ.. చిత్రయూనిట్ అందరికీ నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను'' అని తెలిపారు.

సక్సెస్‌ఫుల్ చిత్రాల నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ.. ''ఈ సినిమా నా కారణంగా కూడా కాస్త ఆలస్యమైంది. ఎప్పుడో రిలీజ్ కావాల్సిన సినిమా. ఈ సినిమాకు శ్రీకాంత్‌గారి షెడ్యూల్ ఉన్నప్పుడు ఆయనని 'గేమ్ చేంజర్' సినిమా షూటింగ్‌కి లాక్కెళ్లిపోయేవాడిని. దీనితో రెండు షెడ్యూల్స్ వాయిదా పడ్డాయి. థ్యాంక్యూ వాసు.. 'గేమ్ చేంజర్' కోసం ఆ టైమ్‌లో నాకు ఎంతో హెల్ప్ చేశావ్. 'కోట బొమ్మాళి పీఎస్'.. ఒక మంచి కాన్సెప్ట్‌తో తయారు చేసుకున్న కమర్షియల్ ఫిల్మ్. ఈ సినిమా మాములుగా వస్తే ఎలా ఉండేదో తెలియదు కానీ.. వైరల్ అవుతున్న 'లింగిడి లింగిడి' సాంగ్ తర్వాత అంచనాలు భారీగా పెరిగాయి. మా అబ్బాయికి ఇప్పుడు 16 నెలలు. వాడికి రోజు రెండు సార్లు అయినా ఆ పాట పెట్టాల్సిందే. (నవ్వుతూ..) మా ఆవిడ చెప్పే వరకు ఈ సాంగ్ గురించి నాకు తెలియదు. తను చెప్పిన తర్వాత కంటిన్యూస్‌గా సాంగ్ వినిపిస్తూనే ఉంది.



# భారత్ ఓటమి.. బంగ్లాలో సంబరాలు

ఢాకా,తెలంగాణ వీణ: ప్రపంచకప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో భారత్ ఘోర పరాజయం పొందిన విషయం తెలిసిందే. టీమిండియాపై ఎన్నో ఆశలు పెట్టుకున్న కోట్లాది మంది అభిమానులు.. ఇప్పటికీ ఆ బాధ నుంచి తేరుకోవడం లేదు. ఇదిలా ఉంటే.. బంగ్లాదేశ్‌లో భారత్ ఓటమిని సెలబ్రేట్ చేసుకున్నారు అక్కడి జనాలు. అందుకు సంబంధించి ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అయితే.. ఈ వీడియోలో ఎంత నిజం ఉందో అనేది చెప్పడం కష్టం. కానీ ఈ వీడియోను చూసిన భారత్ అభిమానులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ లో టీమిండియా ప్రత్యర్థి జట్టుకు ఏ మాత్రం పోటీ ఇవ్వకుండానే ఓటమి చవిచూడాల్సి వచ్చింది. టీమిండియా ఆటగాళ్లలో ఎంత నిల దొక్కుకోవడానికి ప్రయత్నించినా.. ఆసీస్ బౌలర్లు ఆ ఛాన్స్ ఇవ్వలేదు. దీంతో టీమిండియా టైటిల్ కోల్పోవాల్సి వచ్చింది. ఇదిలా ఉంటే.. ఈ వీడియోకు సంబంధించి బంగ్లాదేశ్‌లోని ఢాకా యూనివర్శిటీలో జరిగినట్లు ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో షేర్ చేశారు. ఆ వీడియోలో.. పెద్ద సంఖ్యలో జనాలు బిగ్ స్క్రీన్‌పై జరుగుతున్న మ్యాచ్‌ను వీక్షిస్తున్నట్లు చూడొచ్చు.చీ'లో షేర్ చేసిన ఈ వీడియోను 60 వేల మందికి పైగా వీక్షించారు. ఈ వీడియో కామెంట్‌లో ఒక వీడియో భాగస్వామ్యం



చేశారు. అందులో భారత్ ఓటమిపై బంగ్లాదేశ్ ప్రజలు స్పందిస్తున్నారు. మరోవైపు టీమిండియా ఓటమి తర్వాత.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సహా మొత్తం జట్టు ఆటగాళ్లు తీవ్ర నిరాశకు గురయ్యారు. వారిని ఓదార్చేందుకు తమ డ్రెసింగ్ రూమ్ లోకి ప్రధాని మోదీ వెళ్లి ధైర్యాన్ని నింపారు.

## టీమిండియా ఓటమిపై ఆస్ట్రేలియా దిగ్గజం
# రికీ పాంటింగ్ స్పందన

**'స్లో పిచ్' రూపొందించడం భారత్ వ్యూహాత్మక తప్పిదని అభిప్రాయపడ్డ పాంటింగ్**
**పిచ్ కారణంగా భారత్ మూల్యం చెల్లించుకుందని వ్యాఖ్య**
**అజేయ భారత్‌ను ఓడించే అవకాశం ఆస్ట్రేలియాకు పిచ్ రూపంలో లభించిందన్న మైఖేల్ వాన్**

ప్రపంచ కప్ 2023 ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఓటమిపై ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం రికీ పాంటింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇలాంటి పిచ్‌ను సిద్ధం చేయడం ఆతిథ్య జట్టు వ్యూహాత్మక తప్పిదమని అభివర్ణించాడు. స్లో పిచ్‌ను సిద్ధం చేసినందుకు భారత్ మూల్యం చెల్లించుకుందని వ్యాఖ్యానించాడు. ఉపఖండంలో పిచ్ పరిస్థితులు ఈ మధ్య ఈ విధంగానే ఉంటున్నాయని, భారత్ రూపొందించిన పిచ్ భారత్‌పైకే బ్యాక్ ఫైర్ అయ్యిందని అభిప్రాయపడ్డాడు. మ్యాచ్ సమయంలో తన కామెంటరీలో రికీ పాంటింగ్ ఈ విధంగా స్పందించాడు. ఇక ఇంగ్లండ్ దిగ్గజం మైఖేల్ వాన్ స్పందిస్తూ... టోర్నమెంట్‌లో ఫైనల్ వరకు అజేయంగా నిలిచిన భారత్‌ను ఓడించే అవకాశాన్ని ఆస్ట్రేలియాకి పిచ్ అందించిందని అభిప్రాయపడ్డాడు. ఆస్ట్రేలియా చాలా వ్యూహాత్మకమైన జట్టు అని, వారు చాలా స్పష్టతతో ఆడారని అన్నాడు. ఇలాంటి పిచ్‌ను సిద్ధం చేయడం ఆస్ట్రేలియాకు కలిసొచ్చిందని అన్నాడు. ఆసీస్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ చెప్పినదానిని చేసి చూపించారని, ప్రేక్షకులను నిశ్శబ్దం చేశారని అన్నారు. లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 43 ఓవర్లలో ఛేదిస్తుందని ఊహించలేదని పేర్కొన్నాడు. ఇక భారత్ గొప్ప టీమ్ అయినప్పటికీ పిచ్ ఆస్ట్రేలియాను విజేతగా నిలిపిందని ఇంగ్లండ్ ఆటగాడు నాసిర్ హుస్సేన్ 'స్కై స్పోర్ట్స్'తో మాట్లాడుతూ వ్యాఖ్యానించాడు. టీమిండియాలోని నలుగురు బౌలర్లు అంతగా ప్రభావం చూపకపోవడానికి పిచ్ కారణమని అన్నాడు.ఇక నాకౌట్ మ్యాచ్‌లు మొదలైనప్పటి నుంచి పిచ్‌పై పెద్ద ఎత్తున చర్చ మొదలైన విషయం తెలిసిందే. ముంబైలో జరిగిన న్యూజిలాండ్‌పై సెమీ ఫైనల్‌కు ముందు పిచ్‌ను మార్చారంటూ విమర్శలు వ్యక్తమయ్యాయి. ఇక వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ ఫీల్డింగ్ ఎంచుకున్న విషయం తెలిసిందే. అయితే తాము టాస్ గెలిచినా బ్యాటింగే ఎంచుకునే వాళ్లమని భారత కెప్టెన్ రోహిత్ శర్మ అన్నాడు. మొత్తంగా మొదటి ఫీల్డింగ్ చేసిన ఆస్ట్రేలియాకు పిచ్ నుంచి అన్ని విధాలుగా సహకారం లభించిన విషయం తెలిసిందే.



## వరల్డ్ కప్ గెలిచాక భారతీయులకు
# డేవిడ్ వార్నర్ క్షమాపణ!

**క్షమాపణలు చెబుతున్నా అంటూ వార్నర్ రిప్లై**
**ఇండియా కూడా అద్భుతంగా ఆడిందంటూ కితాబు**

వరల్డ్ కప్‌ను ఆస్ట్రేలియా ఎగరేసుకుపోవడం భారతీయులకు తీవ్ర మనోవేదన మిగిల్చింది. పది విజయాలతో అజేయంగా కనిపించిన భారత్.. ఫైనల్స్‌లో మాత్రం ఓడిపోవడంతో భారతీయుల నిరాశలో కూరుకుపోయారు. ఈ ఓటమి నుంచి భారతీయులు ఇప్పటికీ కోలుకోలేదనే చెప్పాలి. అనేక మంది నెట్టింట తమ ఆవేదనను వెళ్లబోసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఓ నెటిజన్ ఏకంగా ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ ముందు తన ఆక్రోశం వెళ్లగక్కాడు. కోట్ల మంది హృదయాలను ముక్కలు చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే భారతీయుల ఆవేదనను అర్థం చేసుకున్న వార్నర్ కూడా హుందాగా స్పందించాడు. ''మీ అందరికీ క్షమాపణలు. అదో అద్భుతమైన గేమ్. ఇండియా కూడా గొప్పగా ఆడింది'' అంటూ రిప్లై ఇచ్చాడు. భారత్‌పై ఆస్ట్రేలియా ఏడు వికెట్ల తేడాతో ఫైనల్స్‌లో ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, కొందరు మాత్రం వార్నర్ క్షమాపణలు చెప్పాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు.

## తలెత్తుకోండి.. మిమ్మల్ని చూసి
# దేశం గర్విస్తోంది

**: టీమిండియాతో కపిల్‌దేవ్**
**రోహిత్ సేనకు కపిల్‌దేవ్ ప్రశంస**
**చాంపియన్స్‌లా ఆడారని కితాబు**
**మీరెప్పుడో చాంపియన్స్‌గా నిలిచారన్న కపిల్‌దేవ్**
**స్ఫూర్తిని కోల్పోవద్దని పిలుపు**



ప్రపంచకప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో భారత జట్టు ఓటమిపై 1983 ప్రపంచకప్ హీరో కపిల్‌దేవ్ స్పందించాడు. 'చాంపియన్స్‌లా ఆడారు.. సగర్వంగా తలెత్తుకోండి'' అని ప్రశంసించాడు. మీ మెదళ్లలో ట్రోఫీ తప్ప మరో ఆలోచన లేకుండా ఆడారని, కాబట్టి మీరెప్పుడో విజేతగా నిలిచారని కొనియాడాడు. జట్టును చూసి దేశం గర్విస్తోందన్నాడు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు నీ కోసం ఎదురుచూస్తున్నాయని రోహిత్‌ను ఉద్దేశించి పేర్కొన్నాడు.
ఇది కష్టకాలమని తెలిసినా స్ఫూర్తిని కోల్పోవద్దని, దేశం మొత్తం నీకు (రోహిత్) అండగా ఉందని పేర్కొన్నాడు. కాగా, భారత్-ఆస్ట్రేలియా ఫైనల్ మ్యాచ్ డిస్నీ హాట్‌స్టార్‌లో సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది. ఈ మాధ్యమం ద్వారా ఏకంగా 5.9 కోట్ల మంది మ్యాచ్‌ను వీక్షించారు. దీంతో సెమీఫైనల్ మ్యాచ్ రికార్డు (5.3 కోట్లు) రికార్డు తుడిచిపెట్టుకుపోయింది. లీగ్ దశలో ఇండియా-కివీస్ మ్యాచ్‌ను 4.3 కోట్ల మంది చూస్తే.. టీమిండియా-సౌతాఫ్రికా మ్యాచ్‌ను 4.4 కోట్ల మంది వీక్షించారు.

## మోడీ చెడు శకునం
# అందుకే ఓడిపోయాం



ప్రధాని నరేంద్రమోడీపై కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. ఆదివారం జరిగిన ఆస్ట్రేలియా`ఇండియా వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచును ప్రస్తావిస్తూ.. తీవ్ర విమర్శలు చేశారు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ తరుపున ప్రచారం చేసిన రాహుల్ గాంధీ, పీఎం మోడీని టార్గెట్ చేశారు. భారత్ గెలవకపోవడానికి ప్రధాని మోడీనే కారణమని దుయ్యబట్టారు.జలోర్‌లో మంగళవారం జరిగిన ర్యాలీలో మాట్లాడిన రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్రమోడీ ఒక ''చెడు శకునం'' అని అన్నారు. ప్రధాని మోడీ వెళ్లడం వల్లే ఆదివారం ఆస్ట్రేలియాతో జరిగిన 2023 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఓడిపోయిందని విమర్శించారు. ప్రధాని మోడీని ఉద్దేశిస్తూ? ''మన ఆటగాళ్లు దాదాపుగా ప్రపంచకప్ గెలుచుకున్నారు.. కానీ చెడు శకునం వారిని ఓడిపోయేలా చేసింది'' అంటూ దుయ్యబట్టారు.నవంబర్ 25న రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌ని అధికారం నుంచి దించాలని బీజేపీ, మరోసారి అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పోటాపోటీ ప్రచారాలు నిర్వహిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రధానంగా కులగణన హామీని ఇస్తుంటే.. బీజేపీ రాజస్థాన్‌లో మహిళలపై అత్యాచారాలను అడ్డుకుంటామని, కాంగ్రెస్ అవినీతిని బయటపెడతామని ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడనున్నాయి.

## వరల్డ్ కప్ ఫైనల్ నేపథ్యంలో
# సత్య నాదెళ్ల సరదా వ్యాఖ్యలు

**వరల్డ్ కప్ ఫైనల్లో టీమిండియాను ఓడించిన ఆసీస్**
**ఓ పాడ్ కాస్ట్ లో తన అభిప్రాయాలు పంచుకున్న సత్య నాదెళ్ల**
**ప్రతీకారంగా ఆస్ట్రేలియాను కొనేస్తారా? అంటూ ప్రశ్నించిన హోస్ట్**

ఆస్ట్రేలియాను కొనడం, ఓపెన్‌ఏఐని చేజిక్కించుకోవడం జరగని పని అంటూ సత్య వెల్లడిటెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ఐసీసీ వన్డే వరల్డ్ కప్ లో ఆస్ట్రేలియా చేతిలో టీమిండియా పరాజయం పాలవడం పట్ల స్పందించారు. ఈ వరల్డ్ కప్ లో న్యూజిలాండ్ పై టీమిండియా ఆడిన సెమీస్ తో పాటు ఫైనల్ మ్యాచ్ ను కూడా వీక్షించానని చెప్పారు. సత్య నాదెళ్ల ఓ పాడ్ కాస్ట్ లో పాల్గొనగా, "వరల్డ్ కప్ ఫైనల్లో టీమిండియా ఓడిపోయింది కదా... అందుకు ప్రతీకారంగా ఆస్ట్రేలియానే కొనేస్తారా?" అంటూ హోస్ట్ సరదాగా ప్రశ్నించారు. అందుకు సత్య నాదెళ్ల కూడా అంతే సరదాగా బదులిచ్చారు. ఆస్ట్రేలియాను కొనేయడం అంటే ఓపెన్ ఏఐ సంస్థను కొనడం లాంటిదేనని, ఆ రెండు జరగని పని అని వ్యాఖ్యానించారు. అయితే, ఓపెన్‌ఏఐతో తాము భాగస్వాములం కాగలమని, ఆస్ట్రేలియా క్రికెట్ ఆడడాన్ని కూడా ఆస్వాదించగలమని చెప్పారు. చాట్ జీపీటీ సృష్టికర్త ఓపెన్‌ఏఐలో మైక్రోసాఫ్ట్ అతిపెద్ద వాటాదారుగా కొనసాగుతోంది. ఇటీవల ఓపెన్‌ఏఐ తన సీఈవో శామ్ ఆల్ట్ మన్ ను తొలగించగా, అతడికి మైక్రోసాఫ్ట్ సాదరంగా ఆహ్వానం పలికింది.



## టీమిండియాతో టీ20 సిరీస్‌కు
# డేవిడ్ వార్నర్ దూరం

**టీమిండియా-ఆసీస్ జట్ల మధ్య 5 మ్యాచ్ ల టీ20 సిరీస్**
**నవంబరు 23 నుంచి డిసెంబరు 3 వరకు సిరీస్**
**స్వదేశానికి వెళ్లిపోతున్న వార్నర్**
**వార్నర్ స్థానంలో ఆరోన్ హార్డీ ఎంపిక**

టీమిండియా, ఆసీస్ జట్ల మధ్య నవంబరు 23 నుంచి ఐదు మ్యాచ్ ల టీ20 సిరీస్ జరగనుంది. అయితే ఈ సిరీస్ కు దూరంగా ఉండాలని ఆసీస్ సీనియర్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ నిర్ణయించుకున్నాడు. టీమిండియాతో టీ20 సిరీస్ ఆడే ఆసీస్ జట్టుకు వార్నర్ ను కూడా ఎంపిక చేశారు. అయితే, భారత గడ్డపై జరిగిన వరల్డ్ కప్ ముగిశాక స్వదేశానికి వెళ్లాలని వార్నర్ నిర్ణయించుకున్నాడు. వరల్డ్ కప్ లో ఆసీస్ తరఫున వార్నరే అత్యధిక పరుగుల వీరుడు. ఈ ఎడమచేతివాటం డాషింగ్ బ్యాట్స్ మన్ 48.63 సగటుతో 535 పరుగులు చేశాడు. వరల్డ్ కప్ నెగ్గిన ఆసీస్ జట్టులో సభ్యుడైన డేవిడ్ వార్నర్ టీమిండియాతో టీ20 సిరీస్ పాల్గొనడంలేదని ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు (క్రికెట్ ఆస్ట్రేలియా) నిర్ధారించింది. వార్నర్ స్థానాన్ని వర్ధమాన ఆల్ రౌండర్ ఆరోన్ హార్డీతో భర్తీ చేయనున్నట్టు వెల్లడించింది. వరల్డ్ కప్ నెగ్గిన ఆసీస్ జట్టులోని ఏడుగురు ఆటగాళ్లు టీమిండియాతో టీ20 సిరీస్ కోసం భారత్ లోనే ఉండిపోనున్నారు. గ్లెన్ మ్యాక్స్ వెల్, ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్, మార్కస్ స్టొయినిస్, ఆడమ్ జంపా, షాన్ అబ్బాట్, జోష్ ఇంగ్లిస్ లు ఆసీస్ టీ20 జట్టుకు ఎంపికయ్యారు.

**ఆస్ట్రేలియా టీ20 జట్టు ఇదే...**

మాథ్యూ వేడ్ (కెప్టెన్), మాట్ షార్ట్, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, గ్లెన్ మ్యాక్స్ వెల్, టిమ్ డేవిడ్, ఆరోన్ హార్డీ, జాసన్ బెహ్రెండార్ఫ్, నాథన్ ఎల్లిస్, షాన్ అబ్బాట్, మార్కస్ స్టొయినిస్, ఆడమ్ జంపా, తన్వీర్ సంఘా, కేన్ రిచర్డ్సన్.



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం

తెలంగాణ పాలిటిక్స్ 2023





# కేసీఆర్ హయంలో 91వేల మంది రైతుల ఆత్మహత్యలు





తెలంగాణ వీణ, వనపర్తి : చిన్నారెడ్డి నాకు పెద్దన్న లాంటి వారు...ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలి. తెలంగాణలో వనపర్తికి ఒక ప్రాముఖ్యత ఉంది. 1952లో సురవరం ప్రతాప్ రెడ్డి వనపర్తి నియోజక వర్గం నుంచే ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. 1959లో ఆనాటి ప్రధాని నెహ్రూ ఈ ప్రాంతంలో పాలిటెక్నిక్ కాలేజి ప్రారంభించారు. నేను చదువుకుంది వనపర్తిలోనే.. నాకు ఈ ప్రాంతంతో ఎంతో అనుబంధం ఉందని టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. నాడు ఉద్యమ సమయంలో ఏముండే... ఇప్పుడు వందలాది ఎకరాలు వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి ? కేసీఆర్, కేటీఆర్ వేల ఎకరాల్లో ఫామ్ హౌసులు కట్టుకుంటే వారి శిష్యుడు నిరంజన్ రెడ్డి వందల ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టుకుండు అభివృద్ధిలో ముందుండాల్సిన వనపర్తికి నిరంజన్ రెడ్డి చెడ్డపేరు తెచ్చారని ఆరో?పించారు,. వనపర్తి ఎమ్మెల్యే అంటే అత్యంత అవినీతిపరుడనే ముద్ర పడిరది. నిరంజన్ రెడ్డి గుడి మాన్యాలనూ మింగిండు అని రాష్ట్రమంతా కోడై కూస్తోంది. ఇక అభివృద్ధి కోసం ఎవరి దగ్గరో చేతులు చాచడం కాదు.. మన అభివృద్ధి.. మన భవిష్యత్తు మన చేతిలోనే ఉంది. వనపర్తికి పరిశ్రమలు రావాలంటే ఇక్కడ కాంగ్రెస్ గెలవాలి. పాలమూరు జిల్లాను రాష్ట్రానికే ఆదర్శంగా తీసుకునేలా మీరు నిర్ణయం తీసుకోవాలి. కాంగ్రెస్ ఏం చేసిందని కేసీఆర్ అంటుండు. చింతమడకకు రోడ్డు వేసింది...సిద్దిపేటలో కేసీఆర్ చదువుకున్న డిగ్రీ కాలేజి కట్టింది కాంగ్రెస్. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకుంటే కేసీఆర్ కుటుంబం నాంపల్లి దర్గా దగ్గర అడుక్కునేది. తెలంగాణ వస్తే రైతులు, నిరుద్యోగుల ఆత్మహత్యలు ఉండవు అనుకున్నాం. తెలంగాణ వస్తే సింగరేణి, విద్యుత్ కార్మికులు తమ బతుకులు బాగుపడతాయని కలలు కన్నారు. దళితులు, గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలనుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. కేసీఆర్ కుటుంబం... పార్టీ నేతల కలలు మాత్రమే నెరవేరాయని అన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్, సంతోష్, కవిత కలలు నెరవేరాయి తప్ప ప్రజలకు ఒరిగిందేం లేదు. కేసీఆర్ అవినీతి వల్లే మేడిగడ్డ కుంగింది. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ లక్షకోట్లు దోచుకుండు. పదేళ్లు కేసీఆర్ దండుపాళ్యం ముఠా రాష్ట్రాన్ని దోచుకుంది. పదేళ్లు కేసీఆర్ కు అవకాశం ఇచ్చారు... ఒక్క అవకాశం కాంగ్రెస్ కు ఇవ్వండి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతుంది.

**మంత్రి నిరంజన్ రెడ్డిపై ఫైర్**

పంచె కట్టుకుని నిరంజన్ రెడ్డి తనకు తాను వైఎస్ రాజశేఖర్ రెడ్డిని అనుకుంటుండు.. లాల్చీ వేసుకున్న ప్రతీ వాడు లాల్ బహదూర్ శాస్త్రి కాదు.. పంచె కట్టిన ప్రతీవాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాదు.. 2018 నుంచి 2021 వరకు 83వేల మందికి రైతుబీమా ఇచ్చామని నిరంజన్ రెడ్డి ప్రకటించారు. మూడేళ్లలో 83వేల మంది రైతులను పొట్టన పెట్టుకున్న నరహంత ప్రభుత్వం బీఆరెస్ ప్రభుత్వం. తెలంగాణ వచ్చాక అధికారిక లెక్కల ప్రకారం 91వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దీనికి బాధ్యులు ఈ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్...కేసీఆర్ కాదా? రైతు ఆత్మహత్యలను ఆపేందుకే కాంగ్రెస్ రైతు భరోసా పథకం ప్రకటించిందని అయన అన్నారు.

**కేసీఆర్‌కు పదేళ్లు అవకాశమిచ్చారు..**

**కాంగ్రెస్‌కు ఒక్కసారి ఇవ్వండి: రేవంత్ రెడ్డి విజ్ఞప్తి**

కేసీఆర్‌కు పదేళ్లు అవకాశమిస్తే ప్రజలకు చేసిందేమీ లేదని, పైగా బీఆర్ఎస్ నేతలు దోచుకున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. వనపర్తిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీకి మరోసారి అవకాశం ఇస్తే తెలంగాణ పరిస్థితిని ఊహించలేమన్నారు. తెలంగాణ తీసుకువచ్చామని చెప్పిన వారికి పదేళ్లు అవకాశం ఇచ్చారని, ఇప్పుడు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశమివ్వాలని కోరారు. తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ కాదా? తెలంగాణ ఇవ్వడం ద్వారా నష్టం జరుగుతుందని తెలిసినప్పటికీ సోనియా వెనక్కి తగ్గలేదన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్‌కు మరోసారి అవకాశం ఇచ్చే విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని పునరుద్ఘాటించారు.

# కరెంటు కావాలంటే కారుకు ఓటెయ్యండి

**మంత్రి తన్నీరు హరీష్ రావు**

తెలంగాణ వీణ, హుస్నాబాద్ : చిగురుమామిడి మండల కేంద్రంలో మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్, బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ మాజీమంత్రి పెద్దిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర యువనేత ఇంద్రనీల్ లతో కలిసి ఐ ఓ సి పెట్రోల్ పంపు నుండి చిగురుమామిడి బస్టాండ్ చౌరస్తా వరకు వేలమంది గులాబీ శ్రేణులు, ఒగ్గుడోలు, కోలాటాలు, డప్పు చప్పుళ్ళు, బతుకమ్మలు, బోనాలతో మహిళలు, యువకులు కదిలి రాగా మంగళవారం రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ 2014, 2018లో ఆశీర్వదించారు నియోజకవర్గాన్ని వేల కోట్లతో అభివృద్ధి చేశాను ముందు నియోజకవర్గ అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నా ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మూడవసారి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎలక్షన్లప్పుడు కనబడే టూరిస్టులను నమ్మవద్దని గుట్టలు మాయం చేసేందుకు ప్రతిపక్ష పార్టీ నాయకులు కుట్రలు చేస్తున్నారని వారి కుట్రలకు గురికావద్దని ప్రజానీకానికి తెలిపారు. హరీష్ రావు మాట్లాడుతూ సతీషన్న గెలుపు ఖాయం అయిందని అందరివాడు, పేదల పక్షపాతి, చదువుకునే పిల్లలకు అన్నం పెట్టి, ఆకలి తీర్చాడు, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటాడు, నియోజకవర్గానికి రోడ్లు, విద్య, వైద్య మౌలిక సదుపాయాల రంగాలలో అభివృద్ధి చేసిండు ఆశీర్వదించండి అని కోరారు. ఎలక్షన్లు అంటే మూడు రోజుల పండుగ కాదు, ఐదేళ్ల భవిష్యత్తు అని ఉమ్మడి రాష్ట్రంలో ఏ విధంగా ఉండే, ఇప్పుడు తెలంగాణ ఎలా అభివృద్ధి జరిగింది ప్రజలలో చర్చ పెట్టాలని, కాంగ్రెస్, ఎర్రజెండా పార్టీల ఎమ్మెల్యేలు ఉన్నప్పుడు ఏ అభివృద్ధి చెందలేదని సతీషన్న ఎమ్మెల్యేగా హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్ అయింది, అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఐఓసీ బిల్డింగ్ ఓపెన్ చేసుకున్నాం, ప్రభుత్వ ఆస్పత్రి సామర్థ్యాన్ని పెంచుకున్నాం, అవసరమైన నిధులు తెచ్చుకున్నామని, చిగురుమామిడి మండలానికి గోదావరి నీళ్లు తెచ్చానని ఇంకా మిగిలిన అన్ని గ్రామాలకు ఎన్నికల తర్వాత గోదావరి జలాలు అందిస్తానని చెరువులు ఎండాకాలంలో మత్తడులు దుంకుతున్నాయి పుష్కలంగా పంటలు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మహిళా సమైక్య, వివిధ సామాజిక భవనాలు నిర్మించుకున్నామని, తెలంగాణ రాష్ట్రంలో గ్రామ సౌభాగ్యం విలసిల్లుతున్నదని గ్రామ గ్రామానికి రోడ్లు, మురుగునీటి కాలువలు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, విద్యుత్ సబ్స్టేషన్లు, గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించుకుందామని దేశంలో 55 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పాలనలో లేని అభివృద్ధి గడిచిన 9ఏళ్లలో చేసి చూపించామని హరీష్ రావు అన్నారు. కర్ణాటకలో 5 గ్యారంటీలు అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ బోల్తా పడ్డది ఇప్పుడు మనకు 6 గ్యారంటీలు అని వస్తున్నారు వారి మాటలు విని ఆగం కావద్దని ప్రజానీకానికి హరీష్ రావు విజ్ఞప్తి చేశారు ఇప్పటికే కర్ణాటక ప్రజలు మేము ఆగమయినం మీరు ఆగం కాకండి అని తెలంగాణ ప్రజలను కోరుతున్నారు అప్పుడు బిజెపి అధికారంలో ఉన్నప్పుడు 7,8 గంటల కరెంట్ వచ్చింది ఇప్పుడు కాంగ్రెస్ గవర్నమెంట్ 3 గంటల కరెంటు ఇస్తుంది అన్ని ధరలు పెంచిర్రు అని బాధపడుతున్నారని కాంగ్రెస్ వాళ్ల పుట్టుపూర్వోత్తరాలు మనకు తెలియదా ఉచిత కరంటు అన్నారు ఉత్త కరెంటుచేసిండ్రు, వారి పాలనలో ఎరువు బస్తాల కోసం చెప్పులు లైన్లో పెట్టి నిలబడ్డ రోజులు ప్రజలు మర్చిపోవద్దని హరీష్ రావు అన్నారు. వ్యవసాయానికి ఎన్ని గంటలు కరెంటు అవసరమో తెలియని వ్యక్తి పిసిసి అధ్యక్షుడు అయ్యాడని హరీష్ రావు ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలలో చర్చ పెట్టండి, 2023 బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో అంశాలను అందరికీ వివరించాలని పిలుపునిచ్చారు. చిగురు మామిడి మండల ఆసుపత్రిని అప్గ్రేడ్ చేస్తామని అలాగే ఓగులాపూర్ గ్రామ సమస్య స్వయంగా మీ ఊరికి వచ్చి నేను పరిష్కరిస్తానని ఆర్డఆర్ ప్యాకేజీ కావాల్నా, మీ భూములు మీకు కావాల్నా, మీ పిల్లలకు ఉద్యోగాలు కావాలన్నా మీరే నిర్ణయించుకోండి మీరు ఏది చెప్తే అది సతీషన్న నేను మీకు చేసి పెడతామని గ్రామస్తులకు హరీష్ రావు భరోసానిచ్చారు. రుణమాఫీ ఆపింది కాంగ్రెస్ వాళ్లేనని ఇప్పటివరకు 14వేల కోట్లు రుణమాఫీ చేశాము మిగిలిన 4000 కోట్లు ఎలక్షన్ల తర్వాత కచ్చితంగా చేస్తామని హరీష్ రావు మాటిచ్చారు. హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ ను మూడవసారి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని నియోజకవర్గ ప్రజలకు పేరుపేరునా హరీష్ రావు తెలియజేశారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు మద్దతుగా చిగురుమామిడి మండలం వివిధ గ్రామాల నుండి వందలాది మంది వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి గులాబీ కండువా కప్పి హరీష్ రావు, సతీష్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు.



# తడిసి, మోపుడవుతున్న ఎన్నికల ఖర్చు

తెలంగాణ వీణ, వరంగల్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వంలో వ్యయం అనూహ్యంగా పెరిగింది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఒక్కో అభ్యర్థి చేస్తున్న ప్రచార వ్యయం పెరిగింది. ప్రచారానికి రథాలు, వాహనాలు, ప్రచార సామాగ్రి, డిజిటల్ బోర్డులు, కరపత్రాలు, పార్టీ జెండాలు, కండువాలు, డోర్ పోస్టర్లతో అభ్యర్థులు ముమ్మర ప్రచారం సాగిస్తున్నారు. దీంతోపాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న కార్యకర్తలకు భోజనం, మద్యం పంపిణీ, డబ్బు పంపిణీ కూడా తప్పటం లేదు.దీంతో ఒక్కో అభ్యర్థి ఒక రోజుకే రూ.20 నుంచి రూ.50 లక్షల దాకా వెచ్చించాల్సి వస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఒక్కో అభ్యర్థి ఎన్నికల వ్యయం రూ.40 లక్షల లోపే ఉండాలని ప్రచార పరిమితిని విధించింది. బీఆర్ఎస్ పార్టీ అధికారికంగా ఒక్కో అభ్యర్థికి రూ.40లక్షల పార్టీ ఫండ్ చెక్కులను అందజేసింది. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తమ అభ్యర్థులకు పార్టీ ఫండు ఇస్తున్నా, పెరిగిన ప్రచార వ్యయానికి అనుగుణంగా నిధులు సరిపోవడం లేదు.ప్రధాన రాజకీయ పార్టీల తరపున ఎన్నికల బరిలోకి దిగిన కొందరు అభ్యర్థులు ఎన్నికల ప్రచారానికి అవుతున్న వ్యయాన్ని భరించలేమని చేతులెత్తేస్తున్నారు. ఉద్యమకారుల కోటాలో పార్టీ టికెట్లు దక్కిన అభ్యర్థులు, రిజర్వుడు స్థానాల నుంచి పోటీచేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ప్రచార వ్యయం భరించడం కష్టంగా మారింది. ఎన్నికల ప్రచారానికి కావాల్సిన నిధుల కోసం కొందరు అభ్యర్థులు ఆస్తులను సైతం అమ్ముకుంటున్నారు.కొందరు కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నికల ప్రచార వ్యయాన్ని భరించడం కోసం హైదరాబాద్ నగరంలో ఉన్న భూములను అమ్ముకున్నారని సమాచారం. పలువురు అభ్యర్థులు ఎన్నికల ప్రచారం కోసం తమ ఆస్తులను తెగనమ్ముకుంటున్న ఉదంతాలు వెలుగుచూస్తున్నాయి. మరో వైపు కొందరు అభ్యర్థులు కాంట్రాక్టర్లు, బిల్డర్లు, పారిశ్రామికవేత్తల నుంచి విరాళాలు వసూలు చేస్తున్నారు. హైదరాబాద్ ప్రాంతాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ ఫామ్ హౌస్ లను తనఖా పెట్టి డబ్బులు సమకూర్చుకుంటున్నారని సమాచారం.మరికొందరు ఎన్నారై స్నేహితుల నుంచి డబ్బును అప్పుగా తీసుకున్నారని అంటున్నారు. గత ఎన్నికలకు భిన్నంగా ఈసారి ప్రచార రథాల ఖర్చు అనూహ్యంగా పెరిగింది. డీజే సౌండు బాక్సులతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ర్యాలీల్లో పాల్గొనే వాహనచోదకులు, కార్లు,ఆటోలు, బైకులకు పెట్రోలు, డీజిల్ కూడా అభ్యర్థులు పోయిస్తున్నారు. వార్డుల వారీగా రోజుకు 10వేల చొప్పున కార్యకర్తలకు ఇవ్వాల్సి రావడంతో నియోజకవర్గంలో రోజుకు ఖర్చు 20 లక్షల రూపాయలు దాటుతుందని చెబుతున్నారు. ఫంక్షన్ హాళ్లు కిరాయికి తీసుకొని వంటవాళ్లతో వంట చేయించి కార్యకర్తలకు రెండు పూటలా భోజనం పెడుతున్నారు. దీనికి తోడు ఈ నెల కార్తీక మాసం కావడంతో కులాల వారీగా కార్తీక వన సమారాధన పేరిట వన భోజనాల కార్యక్రమాన్ని అభ్యర్థులే భరిస్తున్నారు. వనభోజనాల కార్యక్రమాల్లో ప్రచారం చేయడం ద్వారా ఓట్ల వేట సాగిస్తున్నారు. అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో డప్పులు, టపాసులు, పూలదండలు, డీజే సౌండు, ఇంటింటికి కార్యకర్తలను పంపించి ప్రచారం సాగించడం లాంటికి అభ్యర్థులు కోట్ల రూపాయలు కుమ్మరించాల్సి వస్తోంది.

# ప్రతి గడపకు ప్రభుత్వ ఫలాలు,సేవలు అందించాం

**ఇంటింటి ప్రచారంలో న్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ**

తెలంగాణ వీణ,మంథని : తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యేగా, జెడ్పీ చైర్మన్‌గా పుట్ట మధన్న ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు, తన సేవలను అందించారని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ అన్నారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా సోమవారం మంథని మున్సిపల్ పరిధిలోని పదో వార్డు పద్మశాలివీధిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆనాడు ఎమ్మెల్యేగా,జెడ్పీ చైర్మన్‌గా పుట్ట మధూకర్‌కు అవకాశం కల్పిస్తే మంథని అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకాన్ని అందించారన్నారు.అంతేకాకుండా తన తల్లిపేరున స్థాపించిన పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా అనేక సేవలు అందించారన్నారు. మంథనికి చెందిన ఎంతో మందిపేదలకు సాయం అందించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా ఆదరించిన మంథనిప్రజల గురించే నిత్యం పరితపిస్తారని,మంచి మనస్సున్న నాయకుడు పుట్ట మధూకర్ అని ఆమె కొనియాడారు. అయితే అనేక ఏండ్లుగా మనం ఓట్లు వేసి గెలిపించిన కాంగ్రెస్‌పాలకులు ఏనాడు మన కష్టాలు,కన్నీళ్లు పట్టించుకోలేదని ఆమె విమర్శించారు. మనలను ఓటు బ్యాంకుగా చూశారే తప్ప ఏనాడు ప్రజల అవసరాలకు అనుగుణంగా పరిపాలన అందించలేదన్నారు.గత ఎన్నికల్లో అబద్దాలు, అసత్యప్రచారాలు చేసి పుట్ట మధూకర్‌ను ప్రజలకు దూరంచేసిన కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలిచి ఐదేండ్లలో అభివృద్ధి చేయలేదని,ఏ ఒక్కరికి సాయం చేయలేదని ఆమె విమర్శించారు. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వం దేశం గర్వించే రీతిలో సంక్షేమపథకాలు అమలు చేస్తుందని, ఈసారి మళ్లీ అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేశారని, అందులో ముఖ్యంగా కేసీఆర్ బీమా, సౌభాగ్యలక్ష్మి పథకాలు ప్రతి కుటుంబానికి భరోసా ఇస్తాయన్నారు.వాటితో పాటు పించన్‌లు,రైతుబంధు పెట్టుబడి సాయం పెంచనున్నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వ పథకాలతో పాటు పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా గెలిచిన వెంట ప్రభుత్వ పథకాలతో పాటు తన సొంతంగా ట్రస్టు ద్వారా మరిన్ని గొప్ప సేవలు అందిస్తారని ఆమె వివరించారు. మన భవిష్యత్‌తరాల కోసం ఆలోచన చేస్తున్న పుట్ట మధూకర్‌ను ఆదరించి ఆశీర్వదించాలని, ఈ మట్టి బిడ్డగా ఐదేండ్లు మీకు సేవకుడిలాపనిచేస్తాడని, కారు గుర్తుకు ఓటు వేసి బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆమె కోరారు.






# కంటోన్మెంట్ లో కేటీఆర్ రోడ్ షో

**రోడ్ షో లో పాల్గొన్న తలసాని, జె.ఎం.ఆర్**

తెలంగాణవీణ, కంటోన్మెంట్ ; సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని అన్నానగర్ చౌరస్తా, పికెట్ గులాబీజెండాలతో రెపరెపలాడింది. మంత్రి కేటీఆర్ రోడ్ షోకు జనం పెద్దఎత్తున తరలివచ్చారు. కేటీఆర్ తో పాటు మంత్రి తలసాని,అభ్యర్థి లాస్యనందిత బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి ఉన్నారు. బి జె పి, కాంగ్రెస్ ల పై తీవ్ర స్థాయిలో కె టి ఆర్ మండి పడ్డారు . తండ్రి లేని బిడ్డ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు.కంటోన్మెంట్ ను అన్ని విధాలా అభివృద్ధి చేసేది బి ఆర్ ఎస్ అన్నారు..లాస్యనందిత ను భారీ మెజారిటీ తో గెలిపించాలన్నారు.అనంతరం సంక్షేమ పథకాల గులాబీజెండాకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి గులాబీ పార్టీకి జై కొట్టారు. ఎటు చూసినా జన సందోహమే కనిపించింది. ఓవైపు వేలాదిమంది గులాబీ సైనికులు మరోవైపు జన ప్రభంజనం పోటెత్తడంతో... జై కేసీఆర్ జై బిఆర్ఎస్ నినాదాలతో అన్నానగర్ చౌరస్తా,పికెట్ హోరెత్తింది. కంటోన్మెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితకు అశేషంగా తరలివచ్చిన జనం సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సాయన్న బిడ్డకు అండగా ఉంటామని... ఆమెను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. కంటోన్మెంట్ గడ్డపై ఇతర పార్టీలకు స్థానం లేదని, వన్ అండ్ ఓన్లీ బిఆర్ఎస్ అంటూ నినాదాలు చేశారు.ఈ సభలో బి ఆర్ ఎస్ నాయకులు టి.ఎన్,దేవుల పల్లి శ్రీనివాస్, కుమార్,పాండు యాదవ్,నళిని కిరణ్,లోక్ నాథం,వేణు గోపాల్ రెడ్డి, శ్రీకాంత్ తో పాటు కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..ల్గొని మద్దతు తెలపాలని కోరటం జరిగింది.

# బర్రెలక్క పై గుర్తు తెలియని వ్యక్తుల దాడి




తెలంగాణవీణ, మహబూబ్ నగర్ ; తెలంగాణలో ఏళ్ల తరబడి కోచింగ్ తీసుకుని చదువుకున్న జాబ్‌లు రావడం లేదని, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే బదులు బర్రెలు కాయడం బెటర్ అంటూ శిరీష అనే ఓ నిరుద్యోగ యువతి బర్రెలక్కగా సోషల్ మీడియాలో ఫేమస్ అయిన విషయం తెలిసిందే. కాగా, నిరుద్యోగుల గొంతుకనవుతానంటూ బర్రెలక్క ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగింది. మహబూబ్ నగర్‌లోని కొల్లాపూర్ నియోజకవర్గం నుండి బర్రెలక్క పోటీ చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తుండటంతో శిరీష నియోజకవర్గంలో జోరుగా ప్రచారం చేస్తోంది. ఇందులో భాగంగా ఇవాళ బర్రెలక్క కొల్లాపూర్ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు బర్రెలక్కతో పాటు ఆమె ఆమె సోదరుడిపై దాడి చేశారు. దీంతో బర్రెలక్క కన్నీరు పెట్టుకుంది. ఈ క్రమంలో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఓట్లు చీల్చుతాననే భయంతోనే తనపై దాడి చేశారని అన్నారు. తనపై దాడి చేసింది ఏ పార్టీ వారో తెలిదయన్నారు. రాజకీయాలు అంటేనే రౌడీయిజం అనేవారు.కానీ తాను ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నానన్నారు. నిరుద్యోగుల కోసం పోరాడాటానికి వస్తే.. తనపై ఇలా దాడులు చేస్తున్నారని ఆమె బోరున విలపించారు. ఇప్పటి వరకు తనకు ఎన్నో బెదిరింపు కాల్స్ వచ్చిన తను ఎవరీ పేరు బయటపెట్టలేదన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలా దాడులు చేయడం సరికాదన్నారు. పోలీసులకు తమకు రక్షణ కల్పించాలని కోరారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో నేరచరితులు

**ఏ పార్టీలో ఎవరిపై అత్యధిక కేసులు ఉన్నాయంటే?**

**నేర చరితులకు టిక్కెట్లు ఇవ్వడం ప్రజాస్వామ్యానికి అంత మంచిది కాదన్న ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్**

**కేటీఆర్‌పై 8 కేసులు, రేవంత్ రెడ్డిపై 89, రాజాసింగ్‌పై 89 కేసులు**

**బండి సంజయ్‌పై 59, రఘునందన్ రావుపై 20 కేసులు**



తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణ శాసన సభకు జరుగుతున్న ఎన్నికల్లో 119 నియోజకవర్గాలకు గాను ప్రధాన పార్టీల నుంచి 360 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఇందులో 226 మంది నేర చరిత్ర కలిగి ఉన్నట్లు ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ తెలిపింది. అభ్యర్థుల ఎన్నికల అఫిడవిట్‌లను పరిశీలించి నేర చరిత్ర కలిగిన అభ్యర్థుల డేటాను విడుదల చేసింది. నేర చరిత్ర కలిగిన అభ్యర్థులకు టికెట్లు ఇవ్వడం ప్రజాస్వామ్యానికి అంత మంచిది కాదని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రతినిధులు తెలిపారు. సుప్రీంకోర్టు నిబంధనలు పక్కన పెట్టి రాజకీయ పార్టీలు నేర చరిత్ర కలిగిన అభ్యర్థులకు టికెట్లను కేటాయించిందని తెలిపింది. అన్ని ప్రధాన పార్టీల్లో అభ్యర్థులపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు తెలిపింది. ఏ పార్టీ నుండి గెలిచినా 60 శాతానికి పైగా నేర చరిత్ర కలిగిన అభ్యర్థులు ఈసారి అసెంబ్లీలో ఉంటారని అభిప్రాయపడింది.దేశంలో నేర చరిత్ర కలిగిన ఎమ్మెల్యేలలో తెలంగాణ టాప్ ఫైవ్‌లో ఉండే అవకాశముందని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ పేర్కొంది. బీఆర్ఎస్ అభ్యర్థుల్లో గంగుల కమలాకర్‌పై అత్యధికంగా 10 కేసులు, కేటీ రామారావుపై 8, సబితా ఇంద్రారెడ్డిపై 5 కేసులు, సైదిరెడ్డిపై 5 కేసులు ఉన్నాయి. కాంగ్రెస్ అభ్యర్థుల్లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై 89 కేసులు, ఖానాపూర్ అభ్యర్థి బోజ్జుపై 52 కేసులు, జగ్గారెడ్డిపై 20 కేసులు ఉన్నాయి. బీజేపీలో రాజా సింగ్‌పై 89 కేసులు, బండి సంజయ్‌పై 59, సోయం బాపురావుపై 55, రాఘునందన్ రావుపై 20 కేసులు ఉన్నట్లు తెలిపింది.

Published and printed by Vulloju Srinivas on behalf of sri veena Publications Printed at Telangana Veena Flat No: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsible for Selection of News Under the PRB Act) Phone Number: 040 3566 8720, RNI Reg No. TELTEL/12280 Reproduction in whole or in part without written